వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 31 విశాఖపట్నం, 5 నవంబరు 2022 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## అసాగో బయో ఇథనాల్ ప్లాంట్‌కు సీఎం భూమిపూజ



**తూర్పుగోదావరి:** గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి వద్ద సుమారు రూ.270 కోట్లతో అసాగో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్న బయో ఇథనాల్ యూనిట్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టెక్ మహీంద్ర సీఈఓ సీపీ గుర్నానీ, ఆశీష్.. మంత్రులు గుడివాడ అమర్ నాథ్,తానేటి వనిత, దాడిశెట్టి రాజా, వేణుగోపాలకృష్ణ, ఎంపీలు భరత్ రామ్ , అనురాధ,వంగా గీతా, ఎమ్మెల్యేలు జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు.

శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. 'దేవుడి దయతో ఈ రోజు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ ప్రాంతానికి మంచి చేసే ప్లాంట్ రాబోతోంది. రూ.270 కోట్లతో టెక్ మహీంద్రా గ్రూప్ ఇథనాల్‌ను ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. పరిశ్రముల నెలకొల్పేందుకు ఏపీ మంచి వాతావరణం ఉంది. కేవలం ఆరు నెలల కాలంలోనే అనుమతులు మంజూరు చేసి.. ఈ రోజు భూమి పూజ కూడా చేశాం.

2లక్షల లీటర్ల సామర్థ్యంతో ప్లాంట్ రాబోతుంది. ప్లాంట్ ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. బ్రోకెన్ రైస్‌తో ప్లాంట్‌లో ఇథనాల్ తయారీ చేస్తారు. ప్లాంట్‌తో పాటు బైప్రొడక్ట్ కింద పశువుల దాణా, చేపల మేతకు ఉపయోగపడే ప్రోటీన్ ఫీడ్ కూడా అందుబాటులోకి వస్తుంది. రంగు మారిన ధాన్యానికి కూడా మంచి ధర లభిస్తుంది' అని సీఎం జగన్ అన్నారు.

కాగా, రాజమహేంద్రవరానికి సమీపంలోని ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్‌లో 20 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ గ్రీన్‌ఫీల్డ్ యూనిట్ ద్వారా రోజుకు 200 కిలోలీటర్ల బయో ఇథనాల్ ఉత్పత్తి అవుతుంది. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా 100 మందికి, పరోక్షంగా 400 మందికి ఉపాధి లభించనుంది. ముడిచమురు దిగుమతుల బిల్లును తగ్గించుకోవడంతోపాటు హరిత ఇంధన వినియోగం పెంచడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించాలన్న లక్ష్యంగా 2025-26 నాటికి ప్రతి లీటరు పెట్రోల్‌లో 20 శాతం బయో ఇథనాల్ మిశ్రమం కలపడాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

ప్రస్తుతం లీటరు పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం సగటున 8.41 శాతంగా ఉంది. కోటిలీటర్ల ఇథనాల్‌ను వినియోగించడం ద్వారా 20 వేల టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గుతున్నట్లు అనేక పరిశీలనల్లో వెల్లడైంది. ఒక్కసారిగా కేంద్ర ప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్దేశించడంతో అనేక సంస్థలు ఈ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయి.

భూ కేటాయింపుల దగ్గర నుంచి అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందని, ఈ పెట్టుబడుల ద్వారా హరిత పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని అస్సాగో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశీష్ గుర్నానీ తెలిపారు. భవిష్యత్‌లో ప్రత్యామ్నాయ ఇంధన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ యూనిట్ ద్వారా 500 మందికి ఉపాధి లభించడమే కాకుండా వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రైతులకు అదనపు ప్రయోజనం లభిస్తుందని చెప్పారు. పాడైపోయిన ఆహారధాన్యాలు, నూకలు, వ్యవసాయ ఉత్పత్తుల అవశేషాలు వినియోగించి ఇథనాల్‌ను తయారు చేయడం ద్వారా రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు.

## జ్ఞానాన్ని నిత్యజీవితంలో అన్వయించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తరగతిగదిలో పొందిన జ్ఞానాన్ని నిత్య జీవితంలో అన్వయించడం ఎంతో అవసరమని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా విల్మింగ్టన్ చాన్సలర్ డాక్టర్ అశ్విని కె వోలిటి అన్నారు. శుక్రవారం ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆత్మీయంగా భేటీ అయ్యారు. ఏయూ పూర్వ విద్యార్థి అశ్విని వోలేటి అమెరికాలో ప్రముఖ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా నియమితులు కావడం పట్ల వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేసి, సత్కరించారు. అనంతరం పాలక మండలి సమావేశ మందిరంలో రెండు విశ్వవిద్యాలయాల ప్రతినిధుల బృందం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అశ్విని వోలేటి మాట్లాడుతూ జ్ఞానాన్ని అనువర్తింపచేయడం ఎంతో అవసరమని, ఏయూ ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. స్టార్టప్, ఇంక్యుబేషన్‌లు ఈ కోవకు చెందుతాయన్నారు. యువతను ఉపాధి కల్పించే స్థాయికి తీర్చిదిద్దడంలో ఏయూ ప్రయత్నాలు సఫలం కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఏయూ అనుసరిస్తున్న విధానాలు ఇతర విశ్వవిద్యాలయాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. నూతన విద్యా విధానం బాగుందన్నారు. భవిష్యత్తులో ఫార్మసీ, హెల్త్‌కేర్ అడ్మినిస్ట్రేషన్, కంప్యూటర్ సైన్స్, ఫిన్‌టెక్ రంగాలలో కలసి పనిచేసే దిశగా ఆలోచన చేయాలని ఆహ్వానించారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ యువత శక్తిని సద్వినియోగం చేస్తూ వారిని తీర్చిదిద్దే కార్యక్రమాలను చేస్తున్న విధానం, ఇంక్యుబేషన్ సెంటర్ పనితీరు వివరించారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తారని, విద్యార్థుల ఫీజులు సైతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి ఉన్నత విద్యను ప్రోత్సహిస్తోందన్నారు.

కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలిగా డీన్ డాక్టర్ రోబర్ట్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ చైర్ హెన్రీ, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ కె.శ్రీనివాస రావు, పేరి శ్రీనివాస రావు,ఆచార్య జ్ఞానమణి, డీన్‌లు కె.బసవయ్య,ఇ.ఎన్ ధనుంజయ రావు, టి.షారోన్ రాజు, డాక్టర్ హెచ్.పురుషోత్తం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరిచిన వైసిపి ప్రభుత్వం

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం మతం పంచాయితి పరిధిలో గల కొత్తూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన బాదుడే బాదుడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేరుతో గ్రామాలలో ఎమ్మెల్యేలు ఎంపీలు తిరుగుతున్నారని గ్రామాలలో అభివృద్ధి చేయని గడప గడపకు మన ప్రభుత్వం ఎందుకని ఎక్కడ చూసినా సమస్యలే దర్శనం ఇస్తున్నాయని గ్రామాలలో ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని గత తెలుగుదేశం పార్టీ హయాంలో ఇచ్చిన ఎన్టీఆర్ గృహాలకు పూర్తి అయిన ఇళ్ళులకు బిల్లులు చెల్లించలేని పరిస్తితి ఉందని రాష్ట్రంలో ఆరాచకపాలన సాగుతుందని గ్రామాలలో కనీసం సమస్యలను తెలుసుకునే పరిస్థితి ఎమ్మెల్యే లకు లేదని అభివృద్ధి కుంటుపడిందని నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానికి అంటే విధంగా పెంచేసిన రాష్ట్ర వైసిపి ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని రాష్ట్ర ముఖ్యమంత్రిగా

(మిగతా 2లో)

## పాయింట్ వారిగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పాయింట్ వారిగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చాయాలని జివిఎంసి కమిషనర్ పి. రాజా బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జోన్-2, 8వ వార్డు పరిధిలోని మధురవాడ, మిధిలాపురి కోలనీ, హరిత ఉడా అపార్ట్మెంట్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావుతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్యం విషయంలో నిర్లక్ష్యం వహించకుండా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేయాలని ప్రధాన వైద్యాధికారిని, అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి తడి-పొడి చెత్త వేరు వేరుగా తీసుకోవాలని, క్లాప్ వాహనాలు నిర్ణీత సమయానికే విధులలో ఉండేలా చూడాలని, కాలువలు, రోడ్లు శుభ్రం చేసి ఆ వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించాలని ఆదేశించారు. "ఫ్రైడే-డ్రైడే" సందర్భంగా పరిసరాలు పొడిగా ఉంచుకోవాలని, పూల కుండీలు, నీటి తొట్టెలలో నీరు 3 రోజుల కంటే ఎక్కువ కాలం నిల్వ లేకుండా చూడాలని, స్థానిక ప్రజలకు సూచించారు. హెల్త్ కార్యదర్శులు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఇంటిలోని వార్ వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని, వారికి తగిన సూచనలు ఇవ్వాలని, దోమలు వృద్ధి చెందకుండా కాలువలలో స్ప్రేయింగ్ చేయించాలని ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్ ను ఆదేశించారు. వార్డులో మౌళిక వసతులైన త్రాగు నీరు, పారిశుధ్యం, వీధి దీపాల

(మిగతా 2లో)

## చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ల దాడి



నందిగామలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. నందిగామలో టీడీపీ అధినేత చంద్రబాబు రోడ్‌షోలో రాళ్ల దాడి చేశారు. చంద్రబాబు కాన్వాయ్‌పై ఓ దుండగుడు రాయి విసిరారు. నందిగామలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. నందిగామలో టీడీపీ అధినేత చంద్రబాబు రోడ్‌షోలో రాళ్ల దాడి చేశారు. చంద్రబాబు కాన్వాయ్‌పై ఓ దుండగుడు రాయి విసిరారు. ఈ దాడిలో ఈ దాడిలో చంద్రబాబు, చీఫ్ సెక్యూరిటీ అధికారి మధు గాయపడ్డారు. రాయి విసిరిన సమయంలో విద్యుత్ సరఫరా నిలివేశారు. పోలీసుల భద్రతా వైఫల్యంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ రౌడీలకు భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు చంద్రబాబు రోడ్‌షోలో పోలీసులు, టీడీపీ నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రోడ్‌షో తొందరగా ముగించాలంటూ టీడీపీ నేతలపై పోలీసుల ఒత్తిడి తెచ్చారు. రోడ్‌షోకు భారీగా జనం తరలిరావడంతో అదనపు పోలీస్ బలగాలు రంగంలోకి

(మిగతా 2లో)

## 10 సంవత్సరాలకు ఒకసారి ఆధార్ అప్డేట్ తప్పనిసరి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సచివాలయ వ్యవస్థ ద్వారా అందించే ప్రతి సర్వీస్ ఆధార్ తో ముడిపడి ఉన్నందున, ప్రతి ఒక్కరు 10 సంవత్సరాలకు ఒకసారి ఆధార్ అప్డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. శుక్రవారం ఉదయం ఆంధ్రా విశ్వవిద్యాలయం వై.వి.యస్ మూర్తి ఆడిటోరియంలో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి నిర్వహించిన ఆధార్ వర్క్‌షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని విశాఖ జిల్లాలో 76 ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సిటిజన్ ఆధార్ లో మార్పులు, చేర్పులు చేసుకోవటానికి దూర ప్రయాణాలు చేయకుండా దగ్గరలో ఉన్న సచివాలయానికి వెళ్లి సరి చేసుకోవచ్చని తెలిపారు. ఈ వర్క్‌షాప్ ద్వారా సిబ్బందికి తలెత్తిన సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు. అనంతరం ఆధార్ సేవలకు సంబంధించి గోడపత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జ్ పూర్ణిమా దేవి, జిల్లా కోర్డినేటర్లు నాయుడు, బార్గవ్, సెంట్రల్ మరియు స్టేట్ ఆధార్ టీమ్, సచివాలయాల ఉద్యోగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఝు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠ ప్రాంగణంలోని ఇతర దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు.

## జిల్లా ఎస్పీ గౌతమి శాలి, ఆదేశాలతో అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించిన పోలీసులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాల మేరకు పేకాట, నాటు సారా తయారీ, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడుతున్న వారిపై, సెబ్ అధికారులు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 9 కేసులు నమోదు చేసి, 6గురిని అరెస్టు చేసి, 700 లీటర్ల ఎఫ్.జె.వాష్ ధ్వంసం చేసి, 8.6 లీటర్ల అక్రమ మద్యం, 46 లీటర్ల ఐడి యారక్ స్వాధీనం చేసుకున్నారు.కె.కోటపాడు పీఎస్ పరిధిలో కోటపాడు బస్ స్టాప్ వద్ద అక్రమ గంజాయి రవాణా చేస్తున్న వారిపై దాడి చేసి, ఇద్దరిని అదుపులోకి తీసుకొని, 4 కేజీల గంజాయిని, కీప్యాడ్ మొబైల్, రూ.3,200 రూపాయల నగదును మధ్యవర్తుల సమక్షంలో కె.కోటపాడు పోలీసులు. స్వాదినపరుచుకున్నారు

బుచ్చయ్య పేట పోలీస్ స్టేషన్ పరిధిలో రాజం గ్రామ సమీపంలో కాయిన్ గేమ్(జూదం) ఆడుతున్న వారిపై దాడి చేసి, ఇద్దరును నిందితులను అదుపులోనికి తీసుకొని, రూ.1800/-నగదును స్వాధీనం పోలీసులు స్వాధీనపరచుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 59మందిపై కేసులు నమోదు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 9మందిపై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 312 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.56,490/- లను విధించారు.

ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 28 మందితో

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరిచిన వైసిపి ప్రభుత్వం

చంద్రబాబు నాయుడు గారిని చేయడానికి రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, గూడ సర్పంచ్ కమిడీ జ్ఞాన ప్రకాష్, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారయణ, కొట్నపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు,గూడ వైస్ ప్రెసిడెంట్ రాంబాబు,వార్డు మెంబర్ రాంబాబు,టీడిపి సీనియర్ నాయకులు శివ సాగర్,రాజు,త్రినాథ్,మురళీ,రాజారావు, లక్ష్మణరావు తదితరులు టీడీపీ కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### పాయింట్ వారిగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేయండి

నిర్వహణ తదితర అంశాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలు పడే ప్రదేశాలను గుర్తించి, వ్యర్థాలు పడకుండా స్థానిక ప్రజలకు అవగాన కల్పించాలని, డస్ట్ బిన్లు ఉన్న ప్రదేశాల చుట్టూ శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.

వార్డులో కాలువలు శిధిలావస్థలో ఉన్నందున వాటిని పూన:నిర్మించాలని, హరిత ఉడా అపార్ట్మెంట్ ప్రాంతంలో మురుగునీరు పోయే కాలువలు సరిగాలేనందున వాటిని నిర్మించాలని, స్పీడ్ బ్రేకర్, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్, ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజినీరు మత్స్య రాజు, ఎసిపి శాస్త్రి, అసిస్టెంట్ కమిషనర్ పి. రమేష్, ఎపిడి గంగాధర్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శి తదితరులు పాలోన్నారు.

### చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ల దాడి

దిగాయి. చంద్రబాబు వాహనానికి ముందు, వెనుకా పెద్దఎత్తున రోప్ పార్టీలు ఏర్పాటు చేశారు. చంద్రబాబు వాహనం చుట్టూ అదనపు భద్రతా బలగాలు ఏర్పాటు చేశారు.

**నందిగామలో చంద్రబాబుకు ఘన స్వాగతం:** నందిగామలో చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. నందిగామ రైతుపేట నుంచి చంద్రబాబు రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోకు స్థానికులు, టీడీపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. చంద్రబాబుకు అడుగడుగునా పూలవర్షంతో స్వాగతం పలికారు.

### అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించిన పోలీసులు

యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటి వరకు 5,07,368 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,87,281మంది తో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, ఈవ్ టీజర్ లకు కౌన్సిలింగ్ చేయడం, ట్రాఫిక్ నియమాల పట్ల పోలీసులు అవగాహన కలిగించారు.

## తెలంగాణ టీడీపీ కొత్త అధ్యక్షుడిగా కాసాని



తెలంగాణ టీడీపీ కొత్త అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమితులయ్యారు.

హైదరాబాద్: తెలంగాణ టీడీపీ కొత్త అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఇప్పటిదాకా తెలంగాణ టీడీపీ అధ్యక్షుడిగా ఉన్న బక్కని నర్సింహులును పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు టీడీపీ పొలిట్ బ్యూరోలోకి తీసుకున్నారు. ఆయన స్థానంలో కాసానిని కొత్త అధ్యక్షుడిగా నియమించారు. బక్కని నర్సింహులును జాతీయ కార్యదర్శిగా నియమించారు. మరోవైపు ఈ నెల 10న కాసాని జ్ఞానేశ్వర్ తెలంగాణ టీడీపీ అధ్యక్ష బాధ్యతలు చేపడతారు.

కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఇటీవలే తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడిగా ఉన్న ఆయన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో హైదరాబాద్‌లో టీడీపీలో చేరారు. జ్ఞానేశ్వర్‌కు చంద్రబాబు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాసాని 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కాసాని గతంలో ఎమ్మెల్సీగా, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మెన్ గానూ పనిచేశారు.

## కూల్చివేతల ప్రభుత్వం కూలిపోతుంది: పవన్ కళ్యాణ్

అమరావతి: వైసీపీ ప్రభుత్వంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఇప్పటం గ్రామంలో పోలీస్ బలగాల సాయంతో జేసీబీలతో నిర్ధాక్షిణ్యంగా ఇళ్లు కూల్చివేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చివేతల ప్రభుత్వం కూలిపోతుందన్నారు. వైసీపీకి అనుకూలంగా ఓటు వేసినవారిని ఒకలా.. ఓటు వేయనివారని శత్రువులుగా చూస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పాలన నూటికి నూరుశాతం అలాగే ఉందని, వైసీపీకి అనుకూలంగా లేనివారిని 'తొక్కి నార తీయండి ' అనే విధంగా కొనసాగుతోందన్నారు. ఇప్పటం గ్రామంలో రోడ్డు విస్తరణ పేరుతో అరాచకమే సాగుతోందన్నారు. ఇప్పటం గ్రామవాసులు జనసేన మద్దతుదారులు కావడమే వైసీపీ ప్రజాప్రతినిధుల ఆగ్రహానికి కారణమన్నారు. ఇప్పటికే 70 అడుగుల రోడ్డు ఉంటే ఇంకా విస్తరణేంటని ప్రశ్నించారు. కూల్చివేత నోటీసులపై గ్రామస్తులు ఇప్పటికే కోర్టుకెళ్లారని అన్నారు. గ్రామస్తుల ప్రజా పోరాటానికి, న్యాయ పోరాటానికి జనసేన అండగా నిలబడుతుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాస రాటమహొత్సవంలో పాల్గొన్న ద్రోణంరాజు శ్రీవత్సవ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాస రాటమహొత్సవం సందర్భంగా ఆలయం వద్ద కనకమహాలక్ష్మి చిల్లర వర్తకసంఘం ఆధ్వర్యంలో మహిళలకు పసుపు కుంకుమ, జాకెట్లు పంపిణీ కార్యక్రమంలో ద్రోణంరాజు శ్రీవత్సవ్ పాల్గొని మహిళలకు అందజేశారు. అనంతరం శ్రీవత్సవ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ కార్యక్రమానికి నాన్నగారు స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస రావు ఎలాగైతే వచ్చేవారో అదేవిధముగా నేను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొవడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్, సిటీమోటర్స్ వెంకటేశ్వరావు గారు,కోటా రమేష్ గారు, శ్యామలరావు, వెంకట అప్పారావు, పాలవరపు సత్యన్నారాయణ, జి. లక్ష్మీ, చిల్లర వర్తక సంఘం కస్తూరి, రాజ్యలక్ష్మి, నాగమణి, తులసి రత్నం, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలోని ప్రధాని సభకు ఏర్పాట్లు పరిశీలించిన జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ప్రధానమంత్రి విశాఖ నగరానికి ఈనెల 11వ తేదీన విచ్చేయుచున్న సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్స్ లో సభ ఏర్పాట్ల ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేస్తున్న సభావేదిక పనులను ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి, ఈవెంట్ మేనేజర్, ఆర్ & బి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సభా వేదిక వద్ద అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని, వేదిక అలంకరణ, విద్యుత్తు, మరుగుదొడ్లు, సభకు విచ్చేసిన ప్రజలకు త్రాగునీటి సదుపాయాలు మొదలైన మౌళిక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంతో పాటు ఆయన వచ్చే మార్గాలలో రాజకీయ పార్టీలు ప్లాస్టిక్ బ్యానర్లకు బదులు క్లాత్ బ్యానర్లు వాడేటట్లుగా చూడాలని అధికారులను ఆదేశించారు. రెండు రోజుల పాటు ఆయన నగరంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటున్నందున అధికారులందరూ ప్రోటోకాల్ ను పాటించాలని తెలిపారు. ఈ పర్యటనలో జివిఎంసి ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస్, ఆంధ్రా యూనివర్సిటీ అధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-27-2022 తేదీ. 01.11.2022

**పని పేరు :** అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్/వాల్తేరు వారి పరిధిలోని రెస్ట్ హౌస్‌లు (VRV. ఆఫీసర్స్ రెస్ట్‌హౌస్, సబ్-ఆర్డినేట్ రెస్ట్‌హౌస్, IRH, గ్రూపు-D, రెస్ట్ హౌస్, ట్రాన్సిట్ ఫ్లాట్స్ మరియు ట్రాన్సిట్ అకామిడేషన్) యొక్క అప్ కీపింగ్ మరియు మెయింటెనెన్స్ కొరకు 12 నెలల కాలంనకు అవుట్ సోర్సింగ్.

సుమారు పని విలువ: ₹58,25,322.03, బయానా: 1,16,500/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: 5,900/-.

(2) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-28-2022 తేదీ. 01.11.2022

**పని పేరు :** (1) సీనియర్ సెక్షన్ ఇంజనీరు/W/వాటరు సప్లయి/వాల్తేరు వారి పరిధిలో డాల్ఫిన్ నోస్ రైల్ కాలనీ వద్ద 3,00,000 (లక్షల) గ్యాలన్ల కెపాసిటీ కలిగిన గ్రౌండ్ వాటరు ట్యాంకునకు రిపేర్లు. అనగా RCC ట్యాంకు టాప్ రూఫ్ కవర్, ఫ్లోరింగ్, వాల్ గ్రోటింగ్, వాల్వ్ ఛాంబర్స్ మరియు పైపు లైను వగైరా వంటివి. (2) అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్/వాల్తేరు వారి పరిధిలో విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం నెం. 2 & 3, 4 & 5, 6 & 7, ప్లాట్ ఫారం నెం. 8 షెల్టర్లు పైన మరియు నార్తు, సెంట్రల్, సౌత్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి రూఫ్‌లు వగైరా పైన MS ఫ్లాట్ ఐరన్ విండ్ టైస్ రిపేర్లు మరియు రీప్లేస్‌మెంట్.

సుమారు పని విలువ: ₹60,02,246.61, బయానా: ₹ 1,20,100/-.

(3) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-29-2022 తేదీ. 01.11.2022

**పని పేరు :** సీనియర్ మెటీరియల్స్ మేనేజర్/WSD స్టోరు/విశాఖపట్నం నందు వివిధ బ్యాలన్స్ పనులు నిర్వర్తించుట అనగా ముళ్ళ వైరు కంచెతో కాంపౌండు వాల్ పెంచుట, గ్రౌండు చదును చేయుట, ట్రక్ పాత్‌తో ప్రస్తుతమున్న ఓపెన్ షెడ్ ఫ్లోరింగ్‌నకు మరమ్మతులు మరియు ఓపెన్ షెడ్ మరియు ట్రక్ పాత్ రిపేర్లు మరియు రెండవ ప్రవేశం కొరకు కల్వర్టునకు రిపేర్లు వగైరా (2) నార్తు అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వద్ద రోడ్డు మరియు ట్రాక్‌నకు ఆనుకుని 100 మీటర్లు పొడవు & 1.65 మీటర్లు లోతు కలిగిన RCC డ్రైయిన్, విండ్ టైస్ ఏర్పాటు మరియు విశాఖపట్నం వద్ద 100 HHP లోకో మోటివ్‌లు హోమింగ్ కొరకు విశాఖపట్నం డీజిల్ లోకో షెడ్ పెంపుదల పని కొరకు డీప్ ట్యూబ్ వెల్ ఏర్పాటును అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్/వాల్తేరు యొక్క సీనియర్ సెక్షన్ ఇంజనీరు/W/ఎలక్ట్రిక్ లోకో షెడ్ & డీజిల్ లోకో షెడ్/వాల్తేరు వారి పరిధిలో నిర్వర్తించుట

సుమారు పని విలువ: ₹72,38,727.25, బయానా: ₹ 1,44,800/-.

పని పూర్తి చేయు కాలం: 12 నెలలు (వ.నెం. 1 కొరకు), 06 నెలలు (వ.నెం. 2 కొరకు) & 08 నెలలు (వ.నెం. 3 కొరకు).

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: (అన్ని టెండర్లుకు) 24.11.2022న 1330 గంటలకు

పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా ఇట్టి ఇ-టెండర్లకు సంబంధించి పంపిన మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-667/N/22-23


## పిఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ చిన్నారులను పలకరించిన జిల్లా కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి పిఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న చిన్నారులను జిల్లా కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున పలకరించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో చిన్నారులు, బాల బాలికలు, వారి బంధువులు, సంరక్షకులుతో మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పిఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం ద్వారా పది లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. 18 ఏళ్లు నిండిన తరువాత స్టైఫండ్, 23 ఏళ్లు వచ్చాక పది లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని వివరించారు. ప్రతి చిన్నారిని కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి అక్కడున్న ప్రతి చిన్నారి యొక్క యోగక్షేమాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. బంధువులు, సంరక్షకులు పిల్లలకు మంచి భోజనం, చదువు వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎవరికైనా అమౌంట్ అందనట్లైతే తనకు తెలియజేయాలన్నారు. పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా, ప్రభుత్వం నుండి అందాల్సిన ప్రయోజనాలు అందక పోయినా తెలపాలని పేర్కొన్నారు. ప్రైవేట్ పాటశాలలో చదివే చిన్నారులకు బోధనా రుసుములు నుంచి మినహాయింపు కల్పించేటట్లు చేయాలని డి.ఈ.ఓ చంద్రకళను ఆదేశించారు. ప్రతి సంవత్సరం ఈ విధంగా అందరు పిల్లలతో కలుస్తానని అన్నారు. పిల్లలందరూ బాగా చదువుకోవాలని, మంచి ఉద్యోగాలలో స్థిర పడాలని సూచించారు. జిల్లా బాలల హక్కుల కమిటీ సభ్యులు ఈ పిల్లలకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

అంతకు ముందుగా సమావేశానికి విచ్చేసిన బాలల హక్కుల కమిటీ సభ్యులు మాట్లాడుతూ పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా, ఇబ్బందులు ఎదురైనా తెలపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి డీ.వెంకటేశ్వరి , రాష్ట్ర బాలల హక్కుల కమిటీ అధ్యక్షుడు అప్పారావు , డీఈఓ చంద్రకళ , ఇంఛార్జి సిడిపీఓ మమత, ఎల్ సీ పీ ఓ అనిత, తదితరులు పాల్గొన్నారు.

## దోశలు వేస్తూ ఏడాదికి రూ.50 లక్షల సంపాదన

కష్టపడి కాకుండా ఇష్టపడి చేసే పనిలో ఆనందంతో పాటూ ఆదాయం కూడా ఉంటుందని నిరూపిస్తున్నాడు.. రాజస్థాన్‌కు చెందిన రాజేంద్ర అనే యువకుడు. బికాం చదువును మధ్యలోనే ఆపేశాడు. సొంతంగా వ్యాపారం చేయాలనే ఆలోచనతో.

కష్టపడి కాకుండా ఇష్టపడి చేసే పనిలో ఆనందంతో పాటూ ఆదాయం కూడా ఉంటుందని నిరూపిస్తున్నాడు.. రాజస్థాన్‌కు చెందిన రాజేంద్ర అనే యువకుడు. ఇంటర్ తర్వాత అతడికి చదువుపై ఆసక్తి తగ్గింది. దీంతో బికాంలో అడ్మిషన్ తీసుకుని, చదువును మధ్యలోనే ఆపేశాడు. సొంతంగా వ్యాపారం చేయాలనే అతడి ఆలోచనను ఆచరణలో పెట్టాడు. ఇందుకోసం బెంగళూరు వెళ్లి క్యాటరింగ్‌లో పని చేశాడు. చివరకు దోశలను సరికొత్తగా అందించాలని నిర్ణయించుకున్నాడు. ప్రస్తుతం దోశలు వేస్తూ ఏడాదికి రూ.50 లక్షలు సంపాదిస్తున్నాడు.

రాజస్థాన్ జోధ్‌పూర్ జిల్లాకు చెందిన రాజేంద్ర.. 2020లో బీకామ్‌ను మధ్యలోనే ఆపేశాడు. సొంతంగా ఏదైనా వ్యాపారం చేయాలని నిత్యం ఆలోచించేవాడు. చివరకు కొందరు మిత్రుల సలహా మేరకు బెంగళూరులోని లింగరాజపురం వెళ్లాడు. అక్కడి సౌత్ ఇండియన్ వెడ్డింగ్స్‌లో రెండేళ్ల పాటు క్యాటరింగ్‌లో పని చేశాడు. అప్పుడే దోశల్లో వివిధ రకాల గురించి తెలుసుకున్నాడు. అదే వ్యాపారాన్ని సొంతంగా చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇంటికి వచ్చి 2022 నుంచి తోపుడు బండిపై వివిధ రకాల దోశలను వేయడం ప్రారంభించాడు. ఖవాస్‌ఖండ్ నగరంలోని సర్దార్‌పురా చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతంలో రోజూ ఏడాదికి రూ.50 లక్షలు సంపాదిస్తున్నాడు.

మనుషులు మెసేజ్ చేయడం మామూలే.. కానీ చిలుక చాటింగ్ చేయడం ఎప్పుడైనా చూశారా..

సాయంత్రం అయ్యిందంటే చాలు.. రాజేంద్ర దోశల కోసం భోజన ప్రియులు క్యూకడుతుంటారు. దోశలు వేయడంలో రాజేంద్ర.. కొత్త పద్ధతిని అవలంభించాడు. సౌత్ ఇండియన్ డిష్‌కి వెస్ట్రన్‌ని మిక్స్ చేసి కొత్త రకం దోశను రూపొందించడం ఇతడి ప్రత్యేకత. అలాగే దోశల తయారీలో సౌత్ ఇండియన్‌తో పాటూ స్థానికంగా లభించే మసాలాలను వినియోగిస్తుంటారు. ఇక్కడ పిజ్జా దోశ, జెనీ దోశ, పావ్‌బాజీ కాంబినేషన్ దోశ, మైసూర్ దోశ వంటి సుమారు 99రకాలు అందుబాటులో ఉంటాయి. వీటిలో ఒక్క పిజ్జా దోశకే రోజూ వందల సంఖ్యలో ఆర్డర్లు వస్తుంటాయని రాజేంద్ర చెబుతున్నాడు. గ్యాస్ స్టౌవ్‌పై వండిన దోశ తింటే వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, అందుకే తాను గుండ్రటి ఇనుప పొయ్యిపై బొగ్గులపై దోశ వేయడం ప్రారంభించానని తెలిపాడు. ఇలా చేయడం వల్ల ఆసిడిటీ వంటి సమస్యలు ఉండవని రాజేంద్ర చెబుతున్నాడు.

పెళ్లిళ్ల సీజన్‌లో రాజేంద్రకు విపరీతమైన ఆర్డర్లు వస్తుంటాయి. 2022 నుంచి రాజేంద్ర తోపుడు బండిపై దోశలను వేయడం ప్రారంభించాడు. ప్రత్యేకమైన దోశలను వేసేందుకు కర్నాటక నుంచి మాస్టర్లను పిలిపించినట్లు రాజేంద్ర తెలిపాడు. బొగ్గులపై దోశలను వేయడంతో పాటూ రుచి కూడా అద్భుతంగా ఉండడంతో.. భోజన ప్రియులు గుంపులు గుంపులుగా వస్తుంటారు. పనీర్ కాంబినేషన్, స్పినాచ్, మొక్కజొన్న దోశ మష్రూమ్, స్ప్రింగ్ దోశ, షెజ్వాన్ మసాలా దోశ, పనీర్ స్వీట్ కార్న్ తదితర రకాల దోశలను రూ.70 నుంచి రూ.150వరకు అందిస్తుంటాడు. రోజూ సుమారు 400 మేర ఆర్డర్లు వస్తుంటాయని రాజేంద్ర చెబుతున్నాడు. పనిలో తన అన్నయ్య మోహిత్ చౌదరి కూడా సాయం చేస్తుంటాడని చెప్పాడు. ప్రస్తుతం రాజేంద్ర.. ఏడాదికి రూ.45 నుంచి రూ.50 లక్షల మేర ఆర్జిస్తున్నాడు. ఇష్టంతో చేసే ఏ పని అయినా చివరకు విజయవంతం అవుతుందని నిరూపించిన రాజేంద్రను.. స్థానిక యువత ఆదర్శంగా తీసుకుంటున్నారు.

### పంచాంగం

శనివారం 5-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : ద్వాదశి సా. 05.10
నక్షత్రం : ఉత్తరాభాద్ర రా. 11.58
వర్జ్యం : ఉ. 09.43 ల 11.18




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## టీడీపీ పార్టీ పై ప్రజా మద్దతు రోజు రోజుకు పెరుగుతుంది




**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** పార్టీ నాయకులు, కార్యకర్తలను టీడీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన :మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అరకు నియోజకవర్గం పెదబయలు మండలం గలగండ పంచాయితి ఈదులపుట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు సికరి సుకుమారి అధ్వర్యంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిధిగా పాల్గొన్నారు అంతకు ముందు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ పార్టీపై ప్రజా మద్దతు రోజు రోజుకు పెరుగుతుందని వైఎస్సార్ సీపీ పార్టీ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత గ్రామాలలో మొలైందని ఎక్కడ పర్యటించిన అభివృద్ధి శూన్యమని వైసిపి ప్రభుత్వం వల్ల పివిటిజి సోదరులకు చేసిందేమీ లేదని గత ప్రభుత్వ హయాంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో సీట్లు ఇచి చదివించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఐటీడీఏ లో ప్రత్యేక విభాగం పెట్టీ పివిటిజి సోదరులకు లోన్లు ఇచ్చి ఆదుకున్న ఘనత చంద్రబాబు నాయుడు గారిదేనని గత తెలుగుదేశం పార్టీ హయంలోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందిందని నేడు వైసిపి ప్రభుత్వం వల్ల చేసిందేమీ లేదనీ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరచకపలన సాగిస్తోందని నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానికి అంటే విధంగా ఉన్నాయని పెట్రోల్ డీజిల్ ధరలు పెరగటం వల్ల సామాన్య ప్రజలు బ్రతకాలేని స్థితిలో ప్రజలు ఉన్నారని ఏ గ్రామంలో పర్యటించిన సమస్యలే దర్శనం ఇస్తున్నాయని గ్రామాలలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉందనీ ప్రజలు సంతోషంగా లేరని తెలుగుదేశం పార్టీ గెలుపుకు అందరూ కోరుకుంటున్నారని కనీసం ఎన్నికలో ఓట్లు వేసుకున్న ఎమ్మెల్యేలు ఎంపీలు పట్టించుకోనే పరిస్తితిలో లేరని గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధినీ మరిచరని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని గత తెలుగుదేశం పార్టీ హయంలోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి జరిగిందని గిరిజన పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే పరిస్తితి లేదని గుండెకాయ లాంటి జి.ఓ నెం3 ను వెంటనే పునరుద్ధరణ చేయాలని జి.ఒ నెం 3 పై ఇప్పుడున్న గిరిజన ఎమ్మెల్యేలు ఎంపీలు కనీసం మాట్లాడకపోవడం చాలా దారుణమని గిరిజన ప్రాంతాల్లో ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గెలుపు ఖాయమని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుణ పాఠం తప్పదని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వనీ హెచ్చరించారు

### ఏపీలో ఉద్యోగులు, పెన్షనర్లకు పూర్తిస్థాయిలో పడని వేతనాలు

వాన రావడం, ఉద్యోగులకు జీతాలు పడటం అంతా దైవాదీనంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఒకటిన జీతాలు, పెన్షన్లు చెల్లించకుండా జగన్ ప్రభుత్వం చుక్కలు చూపిస్తోంది.అమరావతి: వాన రావడం, ఉద్యోగులకు జీతాలు పడటం అంతా దైవాదీనంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఒకటిన జీతాలు, పెన్షన్లు చెల్లించకుండా జగన్ ప్రభుత్వం చుక్కలు చూపిస్తోంది. 5వ తేదీ దాటినా ఇప్పటికీ ఉద్యోగులు, పెన్షనర్లలో సగం మందికి చెల్లింపులు జరపలేదు. ఏపీలో ఉద్యోగులు, పెన్షనర్లకు పూర్తిస్థాయిలో వేతనాలు, పెన్షన్లు పడలేదు. 60 శాతం మంది ఉద్యోగులకు వేతనాలు, పెన్షన్‌లు పడలేదని ఆందోళన చెందుతున్నారు. సోమవారం (7వ తేదీ) వరకూ జీతాలు పడే అవకాశం లేదని ఉద్యోగసంఘాలు అంటున్నాయి. జీతాలు, పెన్షన్ల కోసం రిజర్వ్‌బ్యాంక్ నుంచి రూ.1,413 కోట్లు తెచ్చారు. అయినా ఈ మొత్తం కూడా సరిపోలేదు. ఏపీలో పెన్షన్‌లు, వేతనాల కోసం ప్రతినెలా రూ.5,500 కోట్లు అవసరం.

అప్పుల తప్పులతో కేంద్రానికి కళ్లు కప్పి ఏ నెలకు ఆ నెల జగన్ ప్రభుత్వం నెట్టుకు వస్తోంది. ఒకటవ తేదీన కొంతమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్ల ఖాతాల్లో జమ చేసి ఫస్టుకు ఇచ్చేశామోచ్ అని చెప్పుడుకోవడం పరిపాటిగా మారింది. దీంతో 2వ తేదీ నుంచే ట్రెజరీ విభాగానికి ఉద్యోగుల నుంచి ఫోన్ల తాకిడి మొదలవుతోంది. సార్ ఈ రోజైనా పడతాయా? అంటూ దీనంగా ఆరాలు తీస్తుంటారు. సీఎఫ్ఎమ్ఎస్‌ను సాకుగా చూపే సాంకేతిక కారణాల వల్ల పడలేదేమో అంటూ పలు సందర్భాల్లో సర్కార్ బుకాయిస్తోంది. ఇలా నెలలో 10, 15, 20వ తేదీ వరకు జీతాలు పెన్షన్లు పడుతూనే ఉంటాయి. ప్రభుత్వం సకాలంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకపోవడంతో వేతన జీవులకు వెతలు మొదలయ్యాయి.

విశాఖ సమాచారమ్

శనివారం 5-11-2022

## ధర్మమే మనకు శ్రీరామరక్ష

**మనిషికి పుట్టుకతోనే స్వధర్మం వెన్నంటి ఉంటుంది**

అనాదిగా, అవిచ్ఛిన్నంగా ఉన్నదీ, శాశ్వతమైనదీ 'సనాతనధర్మం'. దీన్ని వేదధర్మమనీ అంటారు. మనిషిని అన్ని విధాలైన అనర్థాలు, ఆపదల నుంచి ఉద్ధరించి, ఉన్నతివైపు నడిపించేది ధర్మం. కొన్ని కాలాల్లో కొన్ని కొన్ని ధర్మాలు ఆచరణలో ఉంటాయి. కాని సనాతన ధర్మం సర్వదా ఉండేది. దీన్నెవరో సృష్టించలేదు. దానంతటదే ఆవిర్భవించింది. ఆద్యంతాలులేనిదే సనాతన ధర్మమని శ్రీరామానుజాచార్యులు వ్యాఖ్యానించారు.

సనాతన ధర్మం మనదేశానికి మహాప్రాణం. దీనివల్లనే ప్రపంచంలో అత్యున్నత ఆధ్యాత్మిక శిఖరాన శోభిల్లగలుగుతోంది. ధర్మాన్ని రక్షిస్తే, అది మనల్ని సదా రక్షిస్తూనే ఉంటుంది. దీనికి సాటియైన ధర్మం లోకంలోనే మరొకటి లేదు. ఇది మతం కాదు. ఎందుకంటే మతానికి ఆది-అంతం ఉంటాయి. పరధర్మాచరణకన్న స్వధర్మాన్నే విశ్వసించి చేయడం సముచితమనీ, స్వధర్మానుసరణలో మరణమైనా శ్రేయస్కరమేననీ గీతాప్రవచనతాత్పర్యం. ఇతరులు నీపట్ల ఎలా ప్రవర్తించాలని నీవనుకుంటావో నీవూ అలానే ప్రవర్తించాలనేది సర్వ ధర్మాలసారం. మనిషికి పుట్టుకతోనే స్వధర్మం వెన్నంటి ఉంటుంది. మాతృభక్తి, పితృభక్తి, గురుభక్తి అనే ధర్మసూక్ష్మాలు శైశవదశనుంచే తల్లిదండ్రుల ఆసక్తి, శ్రద్ధల వల్ల పిల్లలకు అలవడతాయి. ఆ తరవాత విద్య, వివేకం, అనుభవం, సమాజంవల్ల మరికొన్ని ధర్మసూత్రాలు వాళ్లు తెలుసుకుంటారు. బంధుప్రీతి వల్ల అర్జునుడు కురుక్షేత్రంలో యుద్ధం చేయనని, స్వధర్మాన్ని త్యజించేందుకు సిద్ధపడితే కృష్ణపరమాత్మ అతణ్ని జాగరూకుణ్ని చేస్తాడు. ధర్మపక్షపాతికి దేనిమీదా వ్యామోహం ఉండదు. ఇతర ప్రాణికి ఏ కష్టమూ కలిగించకపోవడమే ధర్మం.

ధార్మిక జీవనం మంచి మరణానికి దారితీస్తుంది. అంతరాత్మ చెప్పినట్లు జీవించడం ధర్మం. మనసు చెప్పినట్లు జీవించడం అధర్మమవుతుంది. ఇంద్రియవ్యామోహమున్నవారు ధర్మనిర్వహణ చేయలేరు. దేవుడంటే భయభక్తులుండటం వల్లనే మనిషి కొంతలో కొంతైనా ధర్మబద్ధంగా జీవించగలుగుతున్నాడు. ప్రకృతిలోని చెట్టు, గట్టు, ఏరు, గాలి, నేల, నింగి, నిప్పు మొదలైనవన్నీ తమతమ ధర్మాల్ని నిర్వర్తించగలుగుతూంటే, మానవుడే తన ధర్మాన్ని మరిచి విశృంఖలంగా ధర్మ ధిక్కారం చేసి ఎండమావుల్లాంటి భోగాలవెంట పరుగులు తీస్తున్నాడు.

ధర్మానికి, దైవానికి ప్రతీకగా నేలనేలుతున్న సత్యాన్నే పలకాలని మనుస్మృతి. ధర్మవ్యాధోపాఖ్యానంలో ధర్మవ్యాధుడు బహువిధాలైన ధర్మసూక్ష్మాల్ని కౌశికుడికి బోధిస్తాడు. 'సత్యంవద' అనే సూక్తితో తైత్తిరీయోపనిషత్తు సత్యం ద్వారానే ధర్మావిష్కరణ సాధ్యమని చెబుతోంది. సహనం, ధైర్యం, మనోనిగ్రహం, పరధనాపరిగ్రహణం, బాహ్యాభ్యంతరశుచి, సత్యాసత్యవిచక్షణ, కావలసిన పరిజ్ఞానం, సత్యభాషణం, క్రోధ విసర్జనం, ప్రేమ- ఈ పది లక్షణాలు ధర్మజీవనానికి ప్రముఖమైనవిగా విజ్ఞులు చెప్పారు. యుద్ధానికి బయలుదేరేముందు ఆశీస్సుల కోసం తల్లి గాంధారి వద్దకు వచ్చిన దుర్యోధనుణ్ని పుత్రవాత్సల్యంకన్న ధర్మమే శ్రేష్ఠమని నమ్మి, 'ధర్మానికి విజయం లభించుగాక' అని దీవిస్తుంది.

ఆత్మీయత, ప్రశాంతత, ప్రసన్నత, పరపీడనాభావరాహిత్యం, అతిథుల పట్ల ఆదరణ, శిష్టవ్యావహారికత, ఆధ్యాత్మిక చింతన, సత్కార్యాల పట్ల శ్రద్ధ వంటి 55 సద్గుణాల రాశి- 'ధర్మం' సమగ్ర స్వరూపం. మనిషి తన మనసుతోసహా సర్వాంగాలను ధర్మానువర్తనకే వినియోగించాలి. ధర్మప్రతిష్ఠాపన కోసం ఆదిశంకరుల వంటి మహనీయులెందరో అహర్నిశలు కృషిచేసి, అది తమ ధర్మంగానే భావించారు. దుర్యోధనుడి మనసు మార్చాలని భీష్మద్రోణాది ఆచార్యులెంతగానో హితవు చెబుతారు. దుర్యోధనుడంటాడు- 'ధర్మమని తెలిసినా, నేనాచరించలేను. అధర్మమని తెలిసి కూడా దాన్ని అనుసరించడం మానను' అని. తగిన ప్రాయశ్చిత్తం జరగనే జరిగింది. పరకాంతావ్యామోహాన్ని గరళంతో సమానంగా పోల్చింది సనాతన ధర్మం. రావణ దుశ్చరిత్ర అదే నిరూపించింది. సామాజికధర్మాలు, రాజనీతిధర్మాలు, సంప్రదాయక ధర్మాలని వివిధ రకాలుగా ధర్మవర్గీకరణ జరిగింది. సనాతన ధర్మవర్తనుడైనకొద్దీ మనిషి జీవితంలో స్నేహం, ఆనందం, సౌహార్దత, సౌభ్రాతృతం, పరోపకారం, ఔదార్యం, దాతృత్వం వంటి మహోన్నత సద్గుణాలు పెంపొందుతూంటాయి. శ్రీరాముడు, కృష్ణుడి అవతార విశేషాల్లో ఈ సనాతన ధర్మమే ఎల్లెడలా గోచరిస్తుంది మనకు.

ధర్మావలంబనలో ఎంత లీనమవుతామో, అంతగా దుర్వ్యసనాలన్నింటినీ దూరం చేసుకోగలం. రజస్తమోగుణాలను విసర్జించగలం. సనాతన ధర్మం విశ్వధర్మం. సమస్త ప్రాణికోటి శ్రేయానికి సంబంధించింది. పరమ రమణీయమైన ప్రకృతి ధర్మాలకు సంబంధించింది. శ్రుతి-స్మృతి-వేద-పురాణాదుల్లో సర్వత్రా ధర్మమే మూలమంత్రం. కనుక ధర్మమే మనకు శ్రీరామరక్ష!

## ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం శుద్ధ ఏకాదశి శుక్రవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయం మండపంలో మహిళలు దీపాలు వెలిగించి స్వామివారికి పూజలు సమర్పించారు. అర్చకులు పుల ఖండం గిరిబాబు, పులఖండం విజయబాబు, ప్రసాదు స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు నక్షత్ర హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జీవి రమాబాయి తదితరులు పాల్గొన్నారు. ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## అయ్యన్నకు బెయిల్ మంజూరు కావడంతో టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడుచింతకాయల అయ్యన్న పాత్రునికి బెయిల్ మంజూరు కావడంతో .కశింకోట మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తాళ్లపాలెం కూడలి వద్ద మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళి ధర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచాయ కాల్చి ఆనందంతో మిఠాయిలు పంచుకున్నారు. తప్పుడు కేసులు పెట్టి వేదిస్తే న్యాయం ముందు నిలబడవని, సిఐడి పోలీసులు ఇప్పటికైనా తప్పుడు కేసులు పెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులను వేధించడం తగదని అన్నారు.ఈ తుగ్లక్ సీఎం కి మరోసారి పిరికి సీఎం గా నిరూపించుకున్నారు.. ప్రభుత్వానికి సిఐడి పోలీసులకి కోర్టు తీర్పు సిగ్గుచేటు అన్నారు.ఇది కోర్టు తీర్పు మాత్రమే 2024 లో వైసిపి నాయకులకి చుక్కలు చూపించే ప్రజా తీర్పు చూపిస్తాం అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి,మండల తెలుగుయువత నాయకులు సిదిరెడ్డి సూర్యనారాయణ,కలగా సోమేశ్వరరావు,నిరంజన్ కుమార్, కరణం గోవింద్, మెడిసెట్టి సన్యాసి నాయుడు,నయనంసెట్టి రమణారావు,ఉల్లంగిల రమేష్, సత్తిబాబు. ఐటిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింక్ రహదారి నిర్మాణానికి నిధులు సేకరణ



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** చింతపల్లి - జిమాడుగుల మండలాలను కలిపే లింకు రహదారి నిర్మాణానికి నిధులు సేకరిస్తున్నామని తాజంగి ఆటో యూనియన్ అధ్యక్షుడు వంతల పరశురాం అన్నారు. తాజంగి పంచాయతీనీ అనుకోని ఉన్న జి మాడుగుల మండలం వంజరి పంచాయితీ గొందిమెలిక గ్రామానికి చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసిన ఆయన పలుమార్లు ప్రజాప్రతినిధుల, అధికారుల దృష్టికి. సమస్యను తీసుకు వెళ్లినప్పటికీ పరిష్కారానికి నోచుకోకపోవడంతో అటువైపుగా తిరుగుతున్న ఆటోలు, ద్విచక్ర వాహనాలకు చెందిన వారి వద్ద అదే క్రమంలో అటుగా ప్రయాణించే ఆయా ప్రాంత గ్రామ ప్రజల వద్ద తోచిన సహాయంగా స్వచ్ఛందంగా నిధులు సేకరిస్తున్నామని ఆయన తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఈ రహదారి నిర్మాణానికి ఆనాడు నిధులు మంజూరు చేసినప్పటికీ ఆ పనులు చేపట్టిన గుత్తేదారుడు అరకొరగా పనులు పూర్తిచేసి చేతులు దులుపుకోవడంతో వాహన చోదకులు, పాదాచారులు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారని, ఈ ప్రభుత్వంలోనైనా పాడేరు కనెక్టివిటీ రహదారుల పేరిట చేపడుతున్న నిర్మాణాల లోనైనా ఈ రహదారి నిర్మాణం పూర్తవుతుందని భావించిన తమకు నిరాశే మిగిలిందని, ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలు కారణంగా రహదారి కోతకు గురై మరింత అధ్వాన్నంగా మారడంతో రాకపోకలకు తీవ్ర అవరోధం ఏర్పడుతుందని ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని పలుమార్లు పత్రికల ద్వారా సమస్యను ప్రచారం చేసినప్పటికీ ప్రజాప్రతినిధులలో అధికారులలో చలనం రాకపోవడంతో తామే నిధుల సేకరణకు పూనుకున్నామని సేకరించిన నిధులతో స్వచ్ఛందంగా నైనా, సమస్య తాత్కాలిక పరిష్కారానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత శాఖ జిల్లాస్థాయి ఉన్నతాధికారులు స్పందించి లింకు రహదారి నిర్మాణానికి కృషి చేయాలని పరశురాం తో పాటు తాజంగి, గొందిమెలక, సరియా గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు కొర్ర రాంబాబు, అంగనేనీ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పులి సంచరిస్తుందన్న వార్తతో భయం గుప్పెట్లో ప్రజలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని అనకాపల్లి మండలం తుమ్మపాల మూలపేట గ్రామానికి సమీపంలో బెంగాల్ టైగర్ తిరుగుతుందని వార్తలు రావడంతో మండలంలోని ప్రజలు భయంతో బితుకు బితుకు మంటున్నారు. రాష్ట్రంలో బెంగాల్ టైగర్ జిల్లాలు దాటి అనకాపల్లి జిల్లా చేరుకుని సబ్బవరం మండలం వైపు వెళ్లిపోయిందని వార్తలు రావడం, కొద్దిరోజులుగా పులి సంచారం పశువుల మరణాలపై ఎటువంటి వార్తలు రాకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకొని ప్రశాంతంగా ఉన్నారు. ఈ సమయంలో అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం ది బ్బ పాలెం , వెంకుపాలెం మీదగా తుమ్మపాల ఏదో వారి కొండపై మేకల మంద పై దాడి చేసి 20 మేకలను బలిగొందని వార్తలు రావడంతో ఈ ప్రాంత ప్రజలకు కంటిమీద కులుకు లేకుండా పోయింది. కొంతమంది మహిళలు పొలాలకు వెళ్లినప్పుడు పులి సంచారం చూసినట్టు భయపడి ఊర్లోకి వెళ్లిపోయినట్టు కూడా ప్రచారం సాగుతోంది. ఇటీవల ఇదే ప్రాంతంలో చిరుత పులి తిరుగుతున్నట్టు వార్తలు వచ్చాయి.

దీంతో ఈ ప్రాంతంలో బెంగాల్ టైగర్ సంచరిస్తుందా లేక చిరుత పులి తిరుగుతుందా అని అనుమానాలు గ్రామస్తుల నుండి వ్యక్తమవుతున్నాయి. అటవీ శాఖ అధికారులు పులి తిరుగుతున్నట్టు అడుగులను బట్టి గుర్తించినట్టు తెలుస్తోంది. అది శాఖ అధికారులు పులులను పట్టుకోవడంలో సిద్ధహస్తులైన వారిని రప్పించి పులి బారీ నుండి కాపాడవలసిందిగా వెంకిపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు అటవీ శాఖ అధికారులకు విన్నవించారు. ఏదేమైనా అడవిలో ఉండాల్సిన క్రూర మృగాలు జనారణ్యంలో కి వస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ అధికారులు దీనిపై దృష్టి సారించి పులి ని సాధ్యమైనంత తొందరలో పట్టు కోవాల్సిందిగా కోరుతున్నారు.

## జల జీవన్ మిషన్, జగనన్న గృహ కల్ప నిర్మాణ పనులు గిరిజనులకు వరం



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** జల జీవన్ మిషన్, జగనన్న గృహ కల్ప పథకాలు గిరిజనులకు వైకాపా ప్రభుత్వం అందిస్తున్న వరాలని చౌడుపల్లి పంచాయతీ సర్పంచ్ గెమ్మేల లలిత, ఎంపీటీసీ సభ్యురాలు లువ్వాబు మీనా కుమారి లు అన్నారు. ఆ పంచాయతీ పరిధిలోని పశువుల బంద గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కి కుళాయి సదుపాయాన్ని గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. అదే విధంగా మరో కార్యక్రమంలో చవట పాడు గ్రామంలో జగనన్న గృహ కల్ప నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వం ధ్యేయమని, ఇందులో భాగంగానే మన్య ప్రాంతంలో తరతరాలుగా నెలకొని ఉన్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కొరకు జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కి కుళాయి సదుపాయాన్ని, అదే క్రమంలో ప్రతీ పేద వానికి సొంత ఇంటి కల సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేశారన్నారు. అందులో భాగంగానే నేడు ఈ కార్యక్రమాలు నిర్వహించు కోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ వైకాపాను ఆదరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఆ పంచాయతీ ఉప సర్పంచ్ కిల్లో రాజేష్, వార్డ్ మెంబెర్స్ కరుణానిధి, రమణమ్మ గోపాల్, పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి, సీనియర్ నాయకులు అరడా గంగన్న దొర, సాగిన గంగన్న పడాల్, సింహాచలం, కార్తీక్, దాసు, మత్యలింగంపడాల్, ఆ శాఖల అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీనారాయణ కళ్యాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం లో ఉన్న గౌరీ పంచాయతన దేవాలయం లో శివపార్వతులకు, లక్ష్మీనారాయణకు వార్షిక కళ్యాణ సందర్భంగా కళ్యాణ కార్యక్రమం శుక్రవారం అతి వైభవంగా ఆలయ కమిటీ నిర్వహించింది. ఈ కళ్యాణంలో వధువు తరపున మళ్ల అప్పలనాయుడు దంపతులు, మళ్లబుజ్జి దంపతులు, వరుడు తరుపున ఆలయ అధ్యక్షులు బోడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ.. కోశాధికారి కర్రి శివసూర్యనారాయణ మాజీ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు బాలకృష్ణ దంపతులు కల్యాణంలో కూర్చోగా ఈ కళ్యాణ కార్యక్రమాన్ని అంపోలు గోపాలకృష్ణ శర్మ పొందూరు సూర్యనారాయణ శాస్త్రి తేజ గణేష్ వేదమంత్రోక్షరణలతో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమాలకు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## దోమలు నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత వహించాలి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడి లో శానిటేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం లో భాగంగా ప్రజలు కి దోమలు నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్ ) మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దోమలు నివారణ బాధ్యత గా వ్యవహరించాలని ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు.ఓవర్ హెడ్ ట్యాంక్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ శానిటేషన్ సెక్రటరీలు రమణ, వరలక్ష్మి, నీలిమ, భరత్, లలితకుమారి, సంధ్య, సిబ్బంది, స్థానికులు క్రిష్ణ, రాజేష్, పైడిరాజు, సూర్యారావు. సానిటరీ మేస్త్రి లు. మూర్తి. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## పులి దాడిలో మరణించిన ప్రతి మేకకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలంలోని మూల పేట గ్రామంలో పులి దాడిలో మేకలు మరణించిన సంఘటనా స్థలాన్ని శుక్రవారం అఖిలపక్ష నేతలు సందర్శించారు సిపిఐ జిల్లా నాయకులు వై ఎన్ భద్రం, బి ఎస్ పి జిల్లా ఇంచార్జ్ సూదికొండ మాణిక్యాలరావు ఆమ్ ఆద్మీ పార్టీ నేత కొణతాల హరినాథ్ బాబు చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ ప్రజా సంఘాల నేతలు శ్రీరామ్ ఎల్లంకి సత్యనారాయణ తదితరులు సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు చనిపోయిన సుమారు ఇరవై అయిదు మేకలను చూసి అఖిల పక్షం నేతలు తీవ్రంగా ఆవేదన చెందారు మేకలనే జీవనాధారంగా భావించి జీవిస్తున్న మేకల పెంపకం దారుడు ఈ గల. శ్రీను కుటుంబానిఓదార్చి జరిగిన సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ అధికారులు అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసిఇప్పటికైనా ఆ పులి ని బంధించి ప్రజలనుప్రాణాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు పులి దాడిలో చనిపోయిన మేకలకు ఒక్కో మేక కు లక్ష రూపాయలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి మేకల పెంపకం దారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు

## ఓటరు గా నమోదు కు 6097 ధరాఖాస్తులు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గంలో ఓటరు గా 6097 ధరాఖాస్తులు అందాయని జిల్లకలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఆన్ లైన్ లో 5038,ఆఫ్ లైన్ లో 1059 ధరాఖాస్తులు అందాయని, వాటిని పరిశీలించి ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారికి పంపించటం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. అక్టోబర్ ఒకటి నుండి పట్టబద్రులు ఓటరు నమోదు జరుగుతున్న విషయం విధితమే.ఈ నెల 07వ తేది వరకు ఓటరు నమోదు కు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందని, అయితే ఇటీవల ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, ఏడవ తేది లోగా కొత్తగా ఎన్ రోల్ చేసుకోలేక పోయినవారికి నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరుకు అభ్యంతరాల స్వీకరణ సమయం లో కూడా ఫారం 18-19 ద్వారా ఓటరుగా నమోదుకు అవకాశం కల్పించారని కలెక్టర్ వివరించారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవలని కలెక్టర్ కోరారు.

# క్షీరాబ్ధి శయన వ్రతకల్పము

**కేశవాయనమ:**, నారాయణాయనమ:, మాధవాయనమ:, గోంవిందా, విష్ణు మదుసూదనా, త్రివిక్రమ, వామనా, శ్రీధర, హృషీకేశా, పద్మనాభ, దామోదరాయ, సంగర్షణ, వాసుదేవ, ప్రద్యుమ్న, అనిరుద్ధా, పురుషోత్తమా, అధోక్షజా, నరసింహా, అచ్చుత జనార్దన, ఉపేంద్రా, హరే, శ్రీకృష్ణాయనమ:॥

ఉత్తిష్టంతు భూతపిశాచా: ఏతేభూమి భారాకా: ఏతేషాను విరోధేన, బ్రహ్మకర్మ సమారభే ఓంభూ: ఓం భువ: ఓగ్ం సువ: ఓం మహ: ఓం జన: ఓం తప: ఓగ్ం సత్యం ఓం తత్స వితుర్వరేణ్యంభర్గో దేవస్యధీమహి దియోయోన: ప్రచోదయాత్ ఓమాపొజ్యోతి రసోమృతం బ్రహ్మభూర్భవస్సువరో: మమో పాత్తదురిత క్షయద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభాభ్యాం శుభే శోభన ముహూర్తే అద్య బ్రహ్మణ: ద్వితీయ పరార్దే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే, కలియగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే భరతఖండే, అస్మిన్ వర్తమాన వ్యవహారిక చాంద్రమానేన, సంవత్సరే ఆయేనే,ఋతౌ, పక్షౌ,తిథౌ, వాసరే శుభనక్షత్రే, శుభయోగే శుభకరణే ఏవంగుణ విశేషన విశిష్టాయాం శుభతిథౌ, శ్రీమాన్ గోత్ర: నామధేయ: ధర్మపత్ని సమేత:॥ గోత్రస్య నామ ధేయస్య ధర్మపత్ని సమేతస్య మమ సకుటుంబస్య సభ్రాతృకస్య సభాంధనస్య క్షేమస్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వార్యాభివృద్యర్థ్యం మమ ధర్మార్థ కామమోక్ష చతుర్విధ పురుషార్ధ సిద్ద్యర్థం చింతిత సకల మనోభీష్టసిద్ద్యర్థం తులసి ధాత్రి సహిత శ్రీలక్ష్మి నారాయణ దేవతా ముద్దిశ్య, తులసి ధాత్రి సహిత లక్ష్మీనారాయణ దేవతా ప్రీత్యర్థం క్షీరాబ్ధి శయన వ్రతాభ్యాం కర్మ కరిష్యే ॥

అదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణాధిపతి పూజాం కుర్యాత్ । తత: తులసి ధాత్రి సహిత లక్ష్మీనారాయణ దేవతా ముద్దిశ్య - ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడషోపచార పూజాం కరిష్యే ॥ తదంగ కలశ పూజాం కరిష్యే ॥ కలశే గంధ పుష్పాక్షతై: అభ్యర్ఖ్య కలశస్యముఖే విష్ణు: కంఠేరుద్ర: సమాశ్రిత: ॥ మూలేతత్రస్థితో బ్రహ్మ మధ్యేమాతృ గణా:స్మృతా: ॥ కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా ॥ ఋగ్వేధోథ యజుర్వేద: సామవేదో హ్యధర్వణ: అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితా: ॥ ఆ కలశేషు ధావతి పవిత్రే పరిషిద్యతే ఉక్తై: యజ్ఞేషు వర్ధతే అపోవాయిదగుం సర్వం విశ్వాభూతా న్యాప: ప్రాణవా ఆప: పశవ ఆపొన్నమాపో అమృత మాప: సమ్రాడాపో విరాడాపశ్చందాంష్యాపో యజుగ్ష్యాప:

సర్వాదేవతా ఆసోభూర్భోవస్సువరాప ఓం ॥

**గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి**
**నర్మదే సింధుకావేరి జలేస్మిన్ సన్నిధింకురు ॥**

ఆయాంతు శ్రీ తులసిధాత్రి సహిత శ్రీలక్ష్మీనారాయణ పూజార్థం దురిత క్షయ కారకా: కలశోదకేన దేవం ఆత్మానంద పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య ॥ప్రాణప్రతిష్ఠా పనం కరిష్యే ॥ ఆసునీతే పనరస్మాసు చక్షు: పున: ప్రాణహితో దేహిభోగం జోక్పశ్యేమ సూర్యముచ్చరంత మనుమతే మృడయాన స్వస్తి ॥ అమృతంవై ప్రాణా అమృతమాప: ప్రాణానేపయధా స్థానముపహ్యాయతే ॥ తులసి ధాత్రి సహిత శ్రీ లక్ష్మీనారాయణ ప్రాణ ప్రతిష్ఠాపన ముహూర్తస్సుముహూర్తోహస్తు ॥ స్థిరోభవ, సుముఖోభవ, సుప్రసన్నోభవ.

**అధధ్యానం:**

**శ్లో॥ దక్షిణాగ్రకరే శంఖంపద్మంతస్యాప్యధ:కరే**
**చక్రమూర్ధ్వకరే వామే గదాంతస్యాస్యధ: కరే**
**దధానం సర్వలోకేశం సర్వాభరణభూషితం**
**క్షీరాబ్ధిశాయనం దేవం ధ్యాయేన్నారాయణ ప్రభుం**
**తులసీధాత్రీ లక్ష్మీనారాయణ స్వామినే నమ:**

తులసీ ధాత్రీసహిత లక్ష్మీనారాయణస్వామినే నమ: ధ్యాయామి ధ్యానం సమర్పయామి ॥

**శ్లో॥ అవాహయామి దేవత్వం పూజార్థమిహమే ప్రభో ।**
**అగచ్ఛ దేవ దేవేశ సర్వదేవ గణైస్సహ ॥**

తులసీ ధాత్రీసహిత లక్ష్మీనారాయణస్వామినే నమ: అవాహయామి ॥

**శ్లో॥ అనేకహార సంయుక్తం నానామణి విరాజితం**
**రత్నసింహాసనం దేవ ప్రీత్యర్థ ప్రతి గృహ్యతాం ।**
**తులసీధాత్రీసహిత లక్ష్మీనారాయణ స్వామినే నమ:**

రత్నసింహాసనం సమర్పయామి.

**శ్లో॥ పద్మనాహ సురారాధ్య పాదాంభుజ శుభ ప్రద**
**పాద్యం గృహాణభగవాన్ మయానీతం శుభావహం.**

పాద్యం సమర్పయామి నిష్కళంకగుణారాధ్య జగత్రితయరక్షక అర్ఘ్యం గృహాణ మద్దత్తం శుద్ధోదక వినిర్మితం అర్ఘ్యం సమర్పయామి, సర్వరాధ్య నమస్తేస్తు సంసారార్ణ వతారక గృహాణదేవ మదత్తం పరమాచమనీయకం ఆచమనీయం సమర్పియామి. స్వపాదపద్మ సంభూత గంగాశోధిత విష్ణవ పంచామృతై స్నాపయిష్యే తత: శుద్దోదకేవచపంచా మృతస్నానం సమర్పయామి. విద్యుద్విలాస రమ్యేణ సర్వ వస్త్రేణ సంయుతంవస్త్రయుగ్మం గృహాణేదం భక్త్యాదత్తం మయాప్రభో వస్త్ర యుగ్నం సమర్పయామి, నారాయణ నమస్తే స్తు నాకనాదాధి పూజితం స్వర్ణోపవీతం నుద్దతం స్వర్ణదం ప్రతిగృహ్యతాం, యజ్ఞోపవీతం సమర్పయామి, రమాలింగన సంపక్త కాశ్మీర వక్షసే: కస్తూరిమిళితం ధాస్యే గంధం ముక్తిప్రదాయకం, రమ్య గంధం సమర్పయామి, అక్షతాన్ ధవళాన్ శుభ్రాన్ పక్షిరాజ ధ్వజావ్యయ, గృహాణ దేవదేవశ కృపయాభక్తవత్సల అక్షతాన్ సమర్పయామి,బిళ్వపువాళ తులసీదళ మల్లికాభి, స్త్వాం పూజయామి జగదీశ్వర వాసుదేవ పుష్పాణి పూజయామి.

**అథాంగపూజ:** పాదావనత కేశాయనమ: పాదౌపూజయామి, నివృత్తిని మేషాది కాలాత్మ వేనమ: జంఘే పూజయామి, విశ్వరూపాయనమ: జామనీ పూజయామి, జగన్నాధాయనమ: గుహ్యం పూజయామి, పద్మనాభాయనమ: నాభిం పూజయామి, కుక్షిస్థాకిల విష్టపాయనమ: కుక్షిం పూజయామి లక్ష్మి విలసద్వక్షసేనమ: వక్ష: పూజయామి, చక్రాదిహస్తాయనమ: హస్తాన్ పూజయామి, కంబు కంఠాయనమ: కంఠం పూజయామి, చంద్రముఖాయనమ: ముఖం పూజయామి, నాచస్పతయే నమ: వక్త్రం పూజయామి, కేశవాయనమ: నాసికాం పూజయామి, నారాయణనమ: నేత్రౌ పూజయామి, గోవిందాయనమ: శ్రత్రౌ పూజయామి, నిగమశి






రోగమ్యాయనమ: శిర: పూజయామి, సర్వేశ్వరాయ నమ: సర్వాణ్యంగాని పూజయామి.

**అథ విష్ణ్వష్టోత్తర శతనామార్చనం కుర్యాత్:**

**శ్లో ॥** దశాంగం గుగ్గులోపేతం చందనాగరు వాసితం ధూపం గృహాణ దేవేశధూర్జటిస్తుత సద్గుణ. ధూపమాఘ్రయామి, అజ్ఞానధ్వాంతనాశాయ అఖండాలోకశాలినే ఘృతాకావర్తి సంయుక్త దీపందాస్యామి శక్తిత:, దీపందర్శయామి, ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి పృదుకాక్షుఖండాంశ్చ కదళీఫల సంయుతం దాపయిష్యే భవంత్రీత్యై గృహాణ సురవందిత నైవేద్యం సమర్పయామి, పూగీఫల సమాయుక్తం నాగవల్లీదళైర్యుతం విస్తీర్ణ కర్పూరేణ సుశంమిశ్రం తాంబులం స్వీకురు ప్రభో తాంబూలం సమర్పయామి, నీరాజనం దర్శయామినీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి, పుష్పాంజలిం ప్రదా స్యామి భక్త్యా దత్తామిదం ప్రభో అనుగ్రహ హేణ మాంరక్ష దేవదేవ దయానిధే మంత్రపుష్పం సమర్పయామి, ప్రదక్షిణం కరిష్యామి సర్వభ్రమ నివారణం సంసారసాగరాన్మాంత్వం ముద్దరస్వ మహాప్రభోనమస్కారాన్సమర్పయామి,యన్యస్స్యత్యాది,ఏతత్ఫలం తులసిధాత్రీసహిత లక్ష్మీనారా యణమస్తు: ॥

**శ్రీకృష్ణార్పణమస్తు అష్టోత్తర శతనామావళి:**

ఓం విష్ణవే నమ:, ఓం లక్ష్మీపతయే నమ:, ఓం కృష్ణాయ నమ:, ఓం వైకుంఠాయ నమ:, ఓం గరుడధ్వజాయ నమ:, ఓం పరబ్రహ్మణే నమ:, ఓం జగన్నాధాయనమ:, ఓం వాసుదేవాయ నమ:, ఓం తివిక్రమాయ నమ:, ఓం హంసాయ నమ: , ఓం సముద్రమధనాయ నమ:, ఓం హరయే నమ:, ఓం శుభప్రదాయ నమ:, ఓం మాధవాయ నమ:, ఓం పద్మనాభాయ నమ:, ఓం హృషీకేశాయ నమ:, ఓం సనాతనాయ నమ:, ఓం నారాయణాయ నమ:, ఓం మధుపతయే నమ:, ఓం రతారోక్ష్యవాహనాయ, ఓందైత్యాంతకాయనమ:, ఓం అనంతాయ నమ:, ఓం రథవాహనాయ నమ:, ఓం ముకుందాయ నమ:, ఓం ధన్వంతరియే నమ:, ఓం శ్రీనివాసాయ నమ:, ఓం ప్రద్యుమ్నాయ నమ:, ఓం పురుషోత్తమాయ నమ:, ఓంశ్రీవత్సకౌస్తుభధరాయ నమ:, ఓం మురారాతయే నమ:, ఓం అధోక్షజాయ నమ:, ఓం ఋషభాయ నమ:, ఓం మెహినీరూపాయ నమ:, ఓం ధరాయ నమ:, ఓం సంకర్షణాయ నమ:, ఓం పృధవే నమ:. ఓం శింశుమారాయ నమ:, ఓం శ్రీకరాయ నమ:, ఓం కపిలాయ నమ:, ఓం పుండరీకాక్షాయ నమ:, ఓం స్థితికర్త్రే నమ:, ఓం పరాత్పరాయ నమ:, ఓం వనమాలినే నమ:, ఓం యజ్ఞరూపాయ నమ:, ఓం చక్రరూపాయ నమ:, ఓం గదాధరాయ నమ:, ఓం ఉపేంద్రాయ నమ:, ఓం కేశవాయ నమ:, ఓం భూతవాసాయ నమ:, ఓం శ్వేతద్వీపవాసినేన్యాయ నమ:, ఓం గోవిందాయ నమ:, ఓం బ్రహ్మజనకాయ నమ:, ఓం కైటభాసురమర్ధనాయ నమ:, ఓం శ్రీధరాయ నమ:, ఓం కామజనకాయ నమ:, ఓంశేషశాయినేనమ:, ఓం చతుర్భుజాయ నమ:, ఓం క్షీరాబ్ధిశాయినే నమ:, ఓం భూతాత్మానే నమ:, ఓంఅనిరుద్ధాయ నమ:, ఓం భక్తవత్సలాయ నమ:, ఓం నారాయణాయ నమ:, ఓం గజేంద్రవరదాయ నమ:, ఓం త్రిధామ్నే నమ:, ఓంసూర్యమండలమధ్యగాయ, ఓంసనకాదిమునిధ్యేయాయ, ఓం భగవాశతే నమ:, ఓం శంకరప్రియాయ నమ:, ఓం నీలకంఠాయ నమ:, ఓం ధరాకాంతాయ నమ:, ఓం వేదాత్మనే నమ:, ఓం బాదరాయణాయ. ఓంపాంచజన్యధరాయ నమ:, ఓం శ్రీమతే నమ:, ఓం శార్గపాణయె నమ:, ఓం జనార్ధనాయ నమ:, ఓం పీతాంబరధరాయ నమ:, ఓం దేవాయ నమ:, ఓం సూర్యచంద్రవిలోచనాయ, ఓం మత్స్యరూపాయ నమ:, ఓం కూర్మతనవే నమ:, ఓం క్రోధరూపాయ నమ:, ఓం హృషీకేశాయ నమ:, ఓం వామనాయ నమ:, ఓం భార్గవాయ నమ:, ఓం రామాయ నమ:, ఓం హలినే నమ:, ఓం కలీకినే నమ:, ఓం హరాననాయ నమ:, ఓం విశ్వంభరాయ నమ:, ఓంధృవాయనమ:, ఓం దత్తాత్రేయాయనమ:, ఓం అచ్చుతాయ నమ:, ఓం భాగీరధీజన్మభూమినే, ఓం పాదపద్మాయే నమ:, ఓం సత్రాంప్రభవే నమ:, ఓం స్వభవే నమ:, ఓం విభవే నమ:, ఓం ఘనశ్యామాయ నమ:, ఓం జగత్కారణాయ నమ:, ఓం అవ్యయాయ నమ:, ఓం దశావతారాయ నమ:, ఓం శాంతాత్మనే నమ:, ఓం లీలామానుష విగ్రహాయ, ఓం దామోదరాయ నమ:, ఓం విరాడ్రూపాయ నమ:, ఓం భూతభవ్య నమ:, ఓం భవిత్రుభవే నమ:.

**అథ: కథా ప్రారంభం**

**శ్లో॥ శ్రీక్షీరాంభోధితరంగోత్థ బిందుచంద్రకితాకృతిం**
**తులసీవన మాటాయ మాగతం మాధవం భతే ॥**

బ్రహ్మోవాచ:

**శ్లో॥ క్షీరాబ్ధిశయనాద్విష్ణు రుత్థాయద్వాదశిదినే**
**బృందావనం సమాయాతి లక్ష్మిబ్రహ్మదిభిస్సహ ॥**

తా॥ బ్రహ్మదేవుడు చెప్పుచున్నారు. ఎల్లప్పుడు క్షీరసముద్రంలో శయనించి యుండు విష్ణువు ద్వాదశి రోజున లక్ష్మీబ్రహ్మ మొదలగు వారితో గూడి బృందావనమునకు వచ్చుచున్నాడు.

**శ్లో॥ తత్రబృందావనేయ: పూజాం కుర్యాద్బుద్ధిమాన్నర:**
**ఆయురారోగ్యమైశ్వర్యం ప్రాప్నుయాన్నా త్రసంశయ: ॥**

తా॥ కావున నప్పుడట్టి బృందావనమందు నెవ్వడైనను, శ్రద్ధా భక్తులతో విష్ణుపూజసేయునో అతనికిదీర్ఘమైన ఆయుస్సు ఆరోగ్యము ఐశ్వర్యము మొదలుగునవి కలుగుననుటకు సంశయంలేదు.

**శ్లో॥ కార్తిక్యాం శుక్లపక్షేచ ద్వాద్యశా మస్తమే రవౌ**
**తస్మిన్ కాలే మహాపుణ్యం స్నానం దానంచ పూజనం ॥**

తా॥ సాధకుండు కార్తికశుద్ధ ద్వాదశి రోజున సూర్యుడస్తమించిన తరువాత స్నానముగాని, దానముగాని, పూజగాని చేసినటులయిన నధిక ఫలమును జెందును.

**శ్లో॥ క్షీరాబ్ధిశయనాద్దేవో లక్ష్మ్యాసహసమాగతా:**
**యత్రబృందావనేక్షేత్రేనివసన్మునిభిస్సహ**
**తతబృందావనే పూజాం నారాయణ మనామయం**
**తులసీంపూజ యేద్భక్త్యా బ్రహ్మద్యైస్సర్వదేవతై:॥**

తా॥ క్షీరాసముద్రము నుండి లక్ష్మీదేవితో గూడి సమస్తమైన మునుల చేతను నమస్కృతుండై పరమేశ్వరుండయిన నారాయణుడెచ్చట వాసము చేయునో యట్టి బృందావన క్షేత్రమందు పూజనీయుడైనట్టియు నిత్యుడై నటువంటియు తులసి సహితుడై నట్టి శ్రీమన్నారాయణ మూర్తిని బ్రహ్మాది సమస్త దేవతలను శ్రద్ధాభక్తియుక్తులై పూజ చేయవలెను.

**శ్లో॥ వశిష్ఠాది మునిస్త్రైమై: పూజితం తులసివనే**
**తదా ప్రభృతియద్విష్ణు: ప్రతిజ్ఞాం కృతవాన్ ప్రభు:**
**తస్మిన్ దినే తులస్యాంతు య: పూజంకురుతే నర:**
**సర్వపాప వినుర్ముక్త: మమ సాయుజ్య మాప్ను యాత్ ॥**

తా॥ శ్రీ మహావిష్ణువు వశిష్టాది మహామునులచేత నానావిధస్తోత్ర పూర్వకంగా తులసీవన మందు పూజింపబడినవాడై యాకాలము నందు ఈ కార్తీక శుద్ధ ద్వాదశినాడు తులసీవనము నందు ఎవరు పూజించెదరో వారు సమస్త పాపములచేతను విడువబడి నా సాన్నిధ్యమును పొందుదురని ప్రతిజ్ఞ చేసెనట.

**శ్లో॥ దేవో వాస్యదవాయక్షో నారదాది మునీశ్వరా:**
**బృందావనే స్థితం విష్ణు మర్చయుంత్య ఘనాశనం ॥**

తా॥ ఎల్లప్పుడున్న దేవతలేమి యక్షులేమి నారదుడు మొదలగు మునిశ్వరులేమి వీరందరును బృందావనములో సన్నిహితుడైనున్న శ్రీ విష్ణువును సమస్త పాపములు నశించుటకుగాను పూజచేయుచున్నారు.

**శ్లో॥ పతితో వాథశూద్రోవా ద్వాదశ్యాం విష్ణుమర్చయేత్**
**మహాపాతక యుక్తోవా పుణ్యాపాతక సంయుత:**
**తస్య పాపాని నస్యంతి తూలరాశిరివానలాత్**

తా॥ పతితుడుగాని, శూద్రుడైనవాడుగాని, మహాపాతకము, చేసినవాడుగాని, ద్వాదశిరోజున విష్ణువును పూజించినట్లయిన వానిపాపములు అగ్నిహోత్రంలో పడిన పత్తిపోగువలె నశించిపోవును.

**శ్లో॥ నకుర్యాద్య: పుమాన్ పూజా తులసీసహితం హరి:**
**పూర్వపుణ్యం త్యజేయే తరౌరవం నరకం ప్రజేత్ ॥**

తా॥ తులసీ సహితుడైన శ్రీ విష్ణువును యేపురుషుడు పూజ చేయకయుండునో అట్టి పురుషుడు బ రా ం ్వ పుణ్యములు నుండి విడువబడి నటువంటివాడై రౌరవంబను నరకమును బొందును.

**శ్లో॥ స్త్రీ శూద్రై: ప్రాప్యతే స్వర్గం కిం పున: బ్రాహ్మణాదిభి:**

తా॥ బృందావనమందున సన్నిహితుడయిన విష్ణువును పూజించినచో స్త్రీ శూద్రులు అందరూ స్వర్గమును పొందుదురు. గావున బ్రాహ్మణాదులు పూజ చేసినట్లయితే పొందెడి ఫలమును ఇట్టిదని చెప్పవలసిన పనిలేదు.

**శ్లో॥ బృందావనస్య మహత్యం విష్ణోశ్చ ప్రీతికారణాత్**
**దేవగంధర్వ ఋషయ: పూర్వం విష్ణుశ్చ పూజయత్॥**

తా॥ బృందావనము చాలా మహాత్మ్యము గలిగినదని అచ్చోట పూజించినట్లయితే విష్ణువున కత్యంత సంతోషకర మని పూర్వము దేవతలు, గంధర్వులు, ఋషులు మొదలగు వారం దరును బృందావనమందు సన్నిహితుడై శ్రీమహావిష్ణువును పూజచేసిరి.

**శ్లో॥ నార్చయేత్ తులసీదేవేం కార్తీక ద్వాదశీదినే**
**జాయతే పాపరూపేణ చండాల: కోటి జన్మసు ॥**

తా॥ కార్తీక శుద్ధ ద్వాదశి రోజున తులసీ సహితుడైన నారాయణమూర్తిని పూజ చేయని మనుజుడు కోటి జన్మలు పాపిగా చండాలునిగా పుట్టును.

**శ్లో॥ త మేవ పూజయేద్ధీమాన్ తస్మిన్ బృందావనే హరిం**
**బ్రహ్మహత్యాసురాపాప సువర్నస్తేయ సంభవా:**
**గురుతల్పక సంయుక్తా ఉపపాతకకోటభి:**
**తత్సర్వం క్షణమాత్రేణ దహ్యతే తూలిరాశివత్ ॥**

తా॥ ఆ కార్తీక శుద్ధ ద్వాదశి రోజుననే ఆ బృందావనము నందు శ్రీ మహావిష్ణువును అనన్య శరణ్యుడై శ్రద్ధాభక్తులతో పూజచేసినట్లయితే బ్రహ్మహత్యా సురపాపములను, సువర్నస్తేయము మొదలగు మహాపాతకములుగాని, గురుతల్పము మొదలగు అతిపాతకములుగాని ఉపపాతక కోటిలయినగాని నవన్నియు తక్షణ మగ్నిహోత్రము నందుపడిన దూదివలె దగ్ధమగును.

**శ్లో॥ తత్కుర్యాత్పూజనం విష్ణో:తులసీ బృంద సన్నిధౌ**

తా॥ అట్టి మహా పుణ్యకరంబగునట్టిదిగాను తులసి బృందావన సన్నిధనమునందు శ్రీ మహావిష్ణువును పూజించుట ప్రశస్తమనుట.

**శ్లో॥ కల్పోక్త విధినాసమ్య క్పూజయేచ్ఛుద్ధమానసా**
**వేదోక్తం మంత్ర పూతేన పురుష సూక్తేన వాపున:**
**పంచామృత స్నానపూర్వం తతశ్శుద్ధోదకేనచ**
**అభీషించ్యంతితో దేవం స్వర్ణ వస్త్రేణ సంయుతం**
**పుష్పైర్నా నావిధైర్దివ్యై ధూపైదీపై సమర్పియేత్**
**నైవేద్యం చ తథాసమ్యగ్ద త్యాసద్భక్తి పూర్వకం**
**తాంబూలందాపయేత్పశ్చాన్నీ రాజనమత: పరం**
**పూజామేవంతు య: కుర్యాత్సర్వపాపై: ప్రముఖ్యతే ॥**
**సర్వసంవత్సమృద్ధిశ్చ సర్వదా విజయీభవేత్ ॥**

తా॥ పాదకుడగు పురుషుడు స్నానసంధ్యావందనాది నిత్యకర్మానుష్టానంబు సలిపి కల్పోక్తప్రకా రంగ నానావిధ వేదమంత్రముల చేతగాని పురుష సూక్తముచేతగాని శ్రద్ధాభక్తుయుక్తుండై పూజసేయవలెను. ఏలాగంటే "ప్రధమమందు పంచామృత స్నానంగావించి" ఆ పిమ్మట శుద్ధోదకములచే అభిషేకమొనర్చి యా మహావిష్ణువును సర్వవస్త్రములచే నలంకరించి నానావిధములగు పుష్పములచేతను ధూపదీపాదులచే పూజించి భక్తి పురస్సరముగ నైవేద్యము నిచ్చి దక్షిణ తాంబూలములు సమర్పించి ఆ పిదప కర్పూర నీరాజనములు సమర్పింపవలయును, లోకమునందు యెవ్వరేనియు నీప్రకారము పూజనము గావించుచుందురో వారలు సకల పాపములచే విడువబడిసమస్త సంవత్సమృద్ధి కలిగి మిగులు జయశాలియై యుందురు.

**శ్లో॥ తత్రసమ్మార్థ సంకృత్వా గోమయేనోపలిప్యచ**
**పంచర్ణాని చూర్ణాని నీలపీతసితైరపీ**
**స్వర్ణ గౌరాదివర్నేన చాలంకారంతు కారయేత్ ॥**
**పద్మం శంఖం మహాశార్థం చక్రం కౌమోదికిం తథా**
**గోపాదాన్వత్స పాదాంశ్చ అర్చయేద్వేధికోపరి**
**గీతావాద్యైర్వేచ గోష్ఠైశ్రావయేత్తు లసి: కథా ॥**

తా॥ అచ్చోట నూడ్చి గోమయముచేత నలికి వంచవన్నెముగ్గులతో నలంకరించి పద్మమును, శంఖమును, శార్థమును, చక్రమును, కౌమోదికిని, గోపాదములను, వత్సపాదములను ఆ తిన్నె మీద అలంకరించి పూజించి ఆ వెనుక గీత వాద్యములతో వేదఘోషములతో తులసి కథను వినవలయును.

**శ్లో॥ పూజాం తేపి చ సంతుష్ట స్వస్తచిత్తో భవేన్నర:**

తా॥పూజ చేసిన తరువాత సంతుష్టిడుగా నున్నూ స్వచ్ఛమైన మనస్సు గలవాడునున్నూ కాగలడు.

**శ్లో॥ తులసీ వ్రతమహాత్యం శ్రోతవ్యం పుణ్యావాంఛిన:**
**యదిచ్ఛే ద్విష్ణు సాయుజ్యం శ్రోతవ్యం బ్రాహ్మణైస్సహ**
**విష్ణో: ప్రీతిశ్చ కర్తవ్యా శ్రోతవ్యా తులసీకథా**
**ద్వాదశ్యాం శ్రవణాత్తస్యా: పునర్జన్మ న విద్యతే**
**యశ్శృణోతిపఠేద్యస్తు విష్ణులోకం సగచ్ఛతి ॥**

తా॥ పుణ్యము కోరెడువాడు ఏలాగైనా తులసీ వ్రతమహాత్మ్యమును వినవలయును, విష్ణుసాన్నిధ్యము కావలయునన్నట్లయితే బ్రాహ్మణసభలో తులసీ మహాత్మ్యమును వినవలయును. ద్వాదశిరోజున తులసీ కథను విన్నట్లయితే పునర్జన్మ కృతమైన దు:ఖములన్నియు వదలిపోవును. ఎవరు దానిని వినునో, చదువునోవారు విష్ణులోకమును పొందురు.

**శ్లో॥ ధూపదీపంతు య: పశ్యేద్గంగా స్నానఫలంలబేత్**
**నీరాజనాది కాలేఘయ: పశ్యేత్పాపసంయుత:**
**తత్సర్వంసశ్యతే పాపం తులారాశి రివానాలే**
**తేనపుణ్యేన మనుజో విష్ణులోకం సగచ్ఛతి !**

తా॥ అప్పుడు పూజాకాలమనందు ధూపదీపములు చూచిన వాడు గంగాస్నానఫలమును పొందును. పాపము గలవాడెవ్వడయినను నీరాజనమును చూచినటులయితేవాని పాపమంతయు నిప్పులోబడిన ప్రత్తిపోగువలె మండిపోవును. యెవడు నీరాజనమును నేత్రములందును శిరస్సునందును అద్దుకొనునో వారికి విష్ణులోకము కల్గును.

**శ్లో॥ అనంతరంతు నైవేద్యం నారికేళ గుడాదికాన్**
**ఖర్జూర కదళిశ్చైన ఇక్షుఖండాన్ సమర్పయేత్ ।**

తా॥ ఆ వెనుకకు టెంకాయలు, బెల్లము, ఖర్జూరము, అరటిపళ్లు, చెరుకుగడలు మొదలగువానిని నివేదనము చేయవలెను.

**శ్లో॥ ఏతాన్ సమర్పనైవేద్యం తులస్యా: కేశవస్యచ**
**లబ్ధ్వా ప్రాసదం విష్ణోశ్చ మోక్షార్దీబుద్ధిమాన్నర:**
**తత్సమర్చ యేద్విప్రాన్ గంధ పుష్పాతారిభి:**
**పాపావిచ్ఛద్యాదైదక్షిణాంచ స్వశక్తితో:**
**ఏవం విధిచ య: కుర్యాత్కోటిజన్మాఘనాశనం**
**విహగచ్ఛే త్సర్యభోగాత్సరత్రచపరాంగతిం**

తా॥ తులసీ సహితుడైన శ్రీ మహావిష్ణువునకు నైవేద్యము సమర్పించి మోక్షార్థియైన పురుషండు శ్రీ ప్రసాదమంత్రాక్షతలను పుచ్చుకొని శ్రద్ధాభక్తి యుక్తుండయి గంధ పుష్పాక్షతాదులతో బ్రాహ్మణులను పూజించి ఫలములను, యథాశక్తి దక్షిణల నివ్వవలయును. ఈ ప్రకారము కోటి జన్మలయందు చేసిన పాపములను నశింపజేసెదనని ఈ మహామంత్రమును ఎవరోనర్తురో వారికి లోకము నందు సమస్త భోగములను అముష్మికమును మత్కృష్టమైన గతియును కలుగును.

(తరువాయి 5వ పేజీలో)

# సూపర్ మార్కెట్లో దొరికే వీటిని అస్సలు కొనొద్దు



సాధారణంగా బ్రకోలీని మనం కొంటుంటాం. ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలుసు. కానీ, దీనని ఫ్రొజెన్ చేసినప్పుడు రుచితో పాటు ఆకృతిని కూడా కోల్పోతుంది. దీంతో వాటిని సూపర్ మార్కెట్స్ నుంచి కాకుండా స్థానిక మార్కెట్ నుండి కొనడం ఉత్తమం. బ్రోకలీని కవర్లో వేసి గడ్డకట్టేలా ఉంచడం వల్ల స్ఫటికాల అభివృద్ధికి దారితీస్తుందని, ఇది బ్రోకలీ పోషక విలువలని తగ్గిస్తుందని చెబుతున్నారు.

**స్ట్రాబెర్రీస్..** స్ట్రాబెర్రీస రుచి కారణంగా చాలా మంది వీటిని ఇష్టపడతారు. ఈ కారణంగా వీటిని ఏడాది పొడవునా అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తారు. అయితే, వీటిని సీజన్లో మాత్రమే కొనాలని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే స్ట్రాబెర్రీస్ పోరస్ స్వభావాన్ని కలిగి ఉంటాయి. నీటితో నిండినవి, ఘనీభవించడంతో ఇవి విచ్ఛిన్నమవుతాయి. ఇది రుచి, ఆకృతిని నాశనం చేస్తాయి. అదనపు ద్రవంతో నిండి ఉంటాయి. కొన్ని సందర్భాల్లో కాల్షియం క్లోరైడ్, కాల్షియం లాక్టేట్, కాల్షియం ఆస్కార్బేట్, కాల్షియం ప్రొపియోనేట్ వంటి ప్రిజర్వేటివ్స్ స్ట్రాబెర్రీల షెల్ఫ్ లైఫ్, రుచిని పెంచేందుకు ఉపయోగిస్తారు.


**మూలికలు..** అంటే, కొత్తిమీర, పుదీనా వంటివి అన్నమాట. ఇవి తాజా సువాసన కలిగి భోజనానికి మరింత రుచిని జోడించగలవు. మనలో చాలా మంది వీటిని క్లీన్ చేసి, కట్ చేసేంత ఓపిక లేదని వీటిని తీసుకుంటారు. కానీ, ఇవి గడ్డకట్ట క్రమంలో వీటి సామర్థ్యాన్ని, రుచిని కోల్పోతాయి. కలిపి ప్యాక్ చేయడం వల్ల త్వరగా లోపల కుళ్ళిపోయే ప్రమాదం కూడా ఉంది. వీటి షెల్ఫ్ జీవితాన్ని కాపాడేందుకు గడ్డకట్టిన కూరలను కొనడం కంటే వాటిని తాజాగా పెంచుకోవడం మంచిది.

**బర్గర్ ప్యాటీస్..** బర్గర్ ప్యాటీలు, కోల్డ్ చైన్ స్టోర్ నుండి నగ్గెట్స్ కొనడం ఇంట్లో బర్గర్ చేసేందుకు మాంచి ఆప్షన్ అనుకోవచ్చు. కానీ, అవి చేసిన పిండి పదార్థాలు, ఎమల్సిఫైయర్ల వంటి సంకలితాలతో నిండి ఉన్నాయని తెలిస్తే మీరు షాక్ అవుతారు. అంతేకాకుండా ఓవర్ ఫ్రీజింగ్ కారణంగా రుచిని తగ్గిస్తుంది. నిజమైన ఆకృతిని కోల్పోతుంది.

**పుట్టగొడుగులు..** సూపర్ మార్కెట్ నుండి క్లీన్ ఫ్రొజెన్ ప్యాక్ పుట్టగొడుగులు కొనడం ఈజీనే కానీ, వీటిని ఫ్రొజెన్ చేసిప్పుడు అవి మెత్తగా, తడిగా మారుతుంటాయి. వీటిని తినడం అంత మంచిదికాదు.

ఏవైనా సరే మనం కొంటున్నప్పుడు అవి తాజాగా ఉండడం మంచిది. అయితే సూపర్ మార్కెట్లో లభించే ఈ ఫ్రొజెన్ ఫుడ్స్ చాలా రోజులుగా ఉండి వాటి తాజాదనాన్ని కోల్పోతాయి. వీటిని కొనడం వల్ల తాజా ఫుడ్స్లో లభించే పోషకాలు లభించవు. అందుకే వీటి బదులు తాజా పదార్థాలు తీసుకోవడం ఉత్తమం.

# బి12 లోపిస్తే కాళ్ళు, చేతుల్లో సూదులు గుచ్చినట్లుగా అనిపిస్తుంది



అతి ముఖ్యమైన పోషకాలలో ఒకటి విటమిన్ బి 12, ఇది శరీరంలోని ముఖ్యమైన ప్రక్రియలకు సాయపడుతుంది. ఇందులో ఎర్ర రక్తకణాలు, డిఎన్ఏ ఏర్పడటం, మెదడు, నరాల కణాలను అభివృద్ధి చేయడం, ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థను నిర్వహించడం వంటివి ఉంటాయి. అందుకే శరీరంలో విటమిన్ బి12 లేకపోవడం, తగినంతగా లేకపోవడం అనేక రకాల లక్షణాలను కలిగిస్తుంది.

**బి12 లోపం లక్షణాలు..** ఎర్ర రక్తకణాల నిర్మాణం, ఎముకల ఆరోగ్యం, శక్తి స్థాయిలు, మానసిక స్థితికి సాయపడేందుకు విటమిన్ బి12 అవసరం కాబట్టి, ఈ ముఖ్య పోషకం తక్కువ స్థాయిలు మీ జీవితాన్ని ప్రభావితం చేసే ఆరోగ్య సమస్యల్ని కలిగిస్తాయి.

ఈ కారణంగా అలసట, చిరాకు, చర్మంపై లేత పసుపు రంగు, గ్లోసిటిస్, నోటి పూత, మీరు తిరిగే విధానంలో మార్పులు, దృష్టి సమస్యలు, నిరాశ, బలహీన సామర్థ్యాలు ఉంటాయి.

**పరస్తేసియా ఉంటే..** విటమిన్ బి12 లోపం లక్షణాలలో ఒకటి పరేస్తేసియా, ఇది సాధారణంగా చేతులు, కాళ్ళు, పాదాలలో వస్తుంది. కానీ, శరీరంలోని ఇతర భాగాలలో కూడా వస్తుంది.

అత్యంత తీవ్రమైన విటమిన్ బి 12 లోపం కేస్ ప్రజెంటేషన్, సాహిత్య సమీక్ష అనే కేసు నివేదిక ప్రకారం, 83 ఏళ్ళ వ్యక్తి తన వేళ్ళలో పరేస్తేసియా అని చెప్పాడు. అలసట, వెర్టిగో, శారీరక శ్రమ అసహనం, కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం.

వచ్చే 2, 3 నెలల ముందే లక్షణాలు ప్రారంభమయ్యాయని నివేదిక చెబుతోంది. పరిశీలించిన తర్వాత, అన్ని ఇతర ముఖ్య లక్షణాలు సాధారణంగా ఉండగా, వైద్య నిపుణులు రోగి శరీరంలో తక్కువ స్థాయి బి12ని గుర్తించారు. ట్రీట్మెంట్లో బి12 ఇంజెక్షన్స్ ఉన్నాయి. రెండు సంవత్సరాల సమయంలో రోగికి ఎలాంటి లక్షణాలు లేవు.

**సూదులు గుచ్చుకున్నట్లుగా ఉంటే..**

పరేస్తేసియా, పిన్స్, సూదులు అనేది చాలా తరచుగా చేతులు, కాళ్ళు, పాదాలలో వచ్చే శరీరంలో ఇతర భాగంలో వచ్చే సమస్య. పరేస్తేసియా ఉన్న వ్యక్తులు, ముడతలు, దురద, జలదరింపు సమస్యని అనుభవిస్తారు.

ఇది బి12 లోపం లక్షణాలలో ఒకటి అయితే, పరేస్తేసియా ఉంటే ఆ పరిస్థితి ఉందని కాదు. ఇది ఓ నరాల మీద నిర్దిష్ట ఒత్తిడిని సూచిస్తుంది. దీర్ఘకాలిక పరేస్తేసియా అనేది మెడికల్ కండీషన్, నరాల దెబ్బతినడానికి లక్షణం.

**ట్రీట్మెంట్ చేయకపోతే..**

యుకె నేషనల్ హెల్త్ సర్వీసెస్ విటమిన్ బి 12 లక్షణాలను తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించింది. చికిత్సతో అనేక లక్షణాలు మెరుగుపడినప్పటికీ, ట్రీట్మెంట్ చేయకుండా వదిలేస్తే పరిస్థితి వల్ల కలిగే సమస్యలు కోలుకోలేనివిగా ఉంటాయని ఆరోగ్యం చెబుతోంది. పరిస్థితి ఎక్కువ కాలం ట్రీట్మెంట్ చేయకపోతే, సమస్య మరి ఎక్కువయ్యే అవకాశం ఉందని చెబుతోంది. మీ సమస్య ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకుని తగ్గట్టు డాక్టర్స్ ట్రీట్మెంట్ ఇస్తారు.

**ఏమేం తినాలంటే..** మీరు ఎప్పుడు విటమిన్ బి12 అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. పాలు, గుడ్లు, పెరుగు, ఫ్యాటీ ఫిష్, రెడ్ మీట్, క్లామ్స్, తృణధాన్యాలు తీసుకోవడం చాలా మంచిది.

# చాపింగ్ బోర్డు ఇలా క్లీన్ చేస్తే.. మరకలు మాయం అవుతాయ్..!



కిచెన్లో కత్తులు, పీలర్లు, చాపింగ్ బోర్డులు.. ప్రతి రోజూ వాడుతూనే ఉంటాం. ఈ వస్తువులు.. క్లీన్గా ఉండటం చాలా ముఖ్యం. లేకపోతే.. వీటిపై క్రిములు చేరి ఆరోగ్యానికి హాని జరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా.. చాపింగ్బోర్డు రోజూ ఉపయోగిస్తాం. దానిపై కత్తిగాట్లు, కూరగాయల మరకలు, మచ్చలు పడి డర్టీగా మారుతుంది. దాన్ని రోజూ నీటితో శుభ్రం చేస్తాం.. అయినా కత్తిగాట్ల చాటిన క్రిములు దాగి ఉంటాయి. దీనిపై కట్చేసిన కూరగాయలు తింటే ఆరోగ్యానికి హాని జరిగే ప్రమాదం ఉంది. వాటిని వారానికి ఒకసారైనా డీప్ క్లీన్ చేయాలని చెబుతున్నారు. మనం వుడెన్, ప్లాస్టిక్ చాపింగ్బోర్డులు వాడతూ ఉంటాం.


**బేకింగ్ సోడా, నిమ్మకాయ..** బేకింగ్ సోడా, నిమ్మకాయతో చాపింగ్బోర్డు క్లీన్ చేస్తే.. తళతళమెరుస్తుంది. ఇవి క్రిములను కూడా నాశనం చేస్తాయి. ముందుగా చాపింగ్ బోర్డుపై బేకింగ్ సోడా చల్లండి. నిమ్మకాయ బద్దను తీసుకుని బోర్డుపై రుద్దండి. పూర్తైన తర్వాత, బోర్డును 20 నిమిషాల పాటు పక్కన పెట్టేయండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో బోర్డు వాష్ చేసి.. శుభ్రమైన క్లాత్తో తుడవండి.

**నిమ్మకాయతో మరకలు పోతాయ్..** రోజూ కూరగాయాలు, పండ్లు కట్ చేయడం వల్ల చాపింగ్ బోర్డుపై మరకలు అవుతుంటాయి. ఆ మరకలు పోగొట్టేందుకు నిమ్మ తొక్కతో చాపింగ్ బోర్డును గట్టిగా రుద్దితే మరకలు పోయి శుభ్రమవుతుంది.

**చింతపండు..** చింతపండు గుజ్జుకు కొద్దిగా ఉప్పు కలపండి. ఈ మిక్స్తో చాపింగ్బోర్డుపై రుద్ది శుభ్రం చేయండి. ఇవి న్యాచురల్ క్లీనింగ్ ఏజెంట్లా పనిచేస్తాయి. చింతపండు, ఉప్పుతో బోర్డు రుద్దితే.. మరకలు తొలగుతాయి. క్రిములు కూడా నాశనం అవుతాయి.

**ప్లాస్టిక్ చాపింగ్బోర్డు ఇలా క్లీన్ చేయండి..** మీకు ప్లాస్టిక్ చాపింగ్ బోర్డ్ ఉంటే, దానిని ఉప్పు, బేకింగ్ సోడా, వెనిగర్ సహాయంతో చాలా తక్కువ సమయంలో శుభ్రం చేయవచ్చు. బోర్డుపై ఉప్పు, బేకింగ్ సోడాను అప్లై చేసి సుమారు 10 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత స్పాంజ్ సహాయంతో శుభ్రం చేసుకోవాలి. ఇప్పుడు నిమ్మతొక్కతో బాగా రుద్దండి. ఇప్పుడు వైట్ వెనిగర్ని నీళ్లలో వేసి చాపింగ్ బోర్డ్ ఆ నీటిలో ముంచి అలాగే ఉంచాలి. ఆ తర్వాత తరిగిన బోర్డును శుభ్రమైన నీటితో కడిగి ఆరబెట్టాలి.

# బ్లాక్ సాల్ట్, వైట్ సాల్ట్ ఏది బెటర్?



ఉప్పు.. అన్నం, కూరల్లో చిటికెడు వేసినా అద్భుతమైన రుచిని ఇస్తుంది. ఉప్పు లేని వంటకాలు రుచీ పచీ లేకుండా ఉంటాయి. ఉప్పుతో అనర్థాలు ఎక్కువ అని వైద్యులు చెబుతుంటారు. కానీ ఉప్పు లేకుండా వంట పూర్తి కాదు.

ప్రతి ఇంటిలో ఉప్పు సులభంగానే దొరుకుతుంది. కానీ నల్ల ఉప్పును మాత్రం చాలా కొంత మంది మాత్రమే వాడతారు. నల్ల ఉప్పులో ఆయుర్వేద గుణాలు ఉంటాయి. అందుకే రాక్ సాల్ట్ ను ఆయుర్వేద ఔషధాల తయారీలో విరివిగా ఉపయోగిస్తారు.

వైట్ సాల్ట్ ఎక్కువ ఇళ్లలో వాడతారు. బ్లాక్ సాల్ట్ చాలా కొద్ది మంది మాత్రమే ఉపయోగిస్తారు. అయితే ఈ రెండింటిలో ఏది ఉత్తమం..

ఉప్పు ప్రయోజనాలు: ప్రపంచ ఆరోగ్య సంస్థ మానవ శరీరానికి ప్రతి రోజు 5 గ్రాముల సోడియం లేదా ఉప్పు అవసరమని పేర్కొంది. సోడియం క్లోరైడ్ అని కూడా పిలువబడే ఉప్పులో 40 శాతం సోడియం మరియు 60 శాతం క్లోరైడ్ కనిపిస్తాయి. ఇది భోజనానికి రుచిని జోడిస్తుంది మరియు స్టెబిలైజర్ మరియు బైండర్గా పనిచేస్తుంది. అధిక ఉప్పు వాతావరణంలో బ్యాక్టీరియా మనుగడ సాగించదు. ఉప్పు ఆహార సంరక్షణకారిగా కూడా పనిచేస్తుంది. నరాల ప్రేరణలను నిర్వహించడానికి, కండరాలను సంకోచించడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి, నీరు మరియు ఖనిజాల సరైన నిష్పత్తిని ఉంచడానికి మానవ శరీరానికి సోడియం అవసరం.

ఉప్పుతో సమస్యలు తక్కువ రక్తపోటు సమస్య ఉన్నవారు సలాడ్ లేదా ఏదైనా కూరగాయల రసంలో ఉప్పు కలిపి తినాలి. అలాంటివారు ఉప్పుతో కూడిన ఆహారం తీసుకోవాలి. అదే సమయంలో, అధిక రక్తపోటు సమస్య ఉన్నవారు, ఉప్పు ఎంత తక్కువ తింటే అంత మంచిదని వైద్యులు చెబుతుంటారు. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల కిడ్నీలో రాళ్లు, తలనొప్పి, గుండె వైఫల్యం, అధిక రక్తపోటు, స్ట్రోక్, ఉబ్బరం మొదలైన వాటి అవకాశాలను పెంచుతుంది. మీకు ఇలాంటి సమస్యలు ఉన్నట్లైతే మీరు వైట్ సాల్ట్ తీసుకోవడాన్ని పూర్తిగా తగ్గించాలి. అలాగే వైట్ సాల్ట్ బదులు బ్లాక్స్ సాల్ట్ వాడుకోవాలి.

నల్ల ఉప్పు ఆరోగ్యకరమా? 1. పోషకాలు సమృద్ధిగా: బ్లాక్ సాల్ట్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. సోడియం స్థాయిలు తక్కువ ఉంటాయి. 2. కడుపు సమస్యలను తగ్గిస్తుంది: నల్ల ఉప్పు కాలేయానికి పిత్త ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది గుండెల్లో మంట లేదా ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరంలో యాసిడ్ స్థాయిలను నియంత్రిస్తుంది. 3. కండరాల నొప్పులను నివారిస్తుంది: బ్లాక్ సాల్ట్లో మంచి పొటాషియం కూడా ఉంటుంది. ఇది మీ కండరాల ఆరోగ్యానికి మంచిది. 4. రక్తంలో గ్లూకోజ్ని తగ్గిస్తుంది: డయాబెటిస్ లేదా హైపర్టెన్షన్తో బాధపడే రోగులకు నల్ల ఉప్పు మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడంలో, రక్తపోటు స్థాయిలను పెంచడంలో సహాయపడుతుంది. 5. బరువు తగ్గడంలో సహాయం: బ్లాక్ సాల్ట్ బరువు తగ్గడంలో కూడా అనువైనది. ఇది నీరు నిలుపుదల మరియు ఉబ్బరం నివారించడం ద్వారా సోడియం తీసుకోవడాన్ని తగ్గిస్తుంది. 6. మలబద్ధకాన్ని నివారిస్తుంది: అల్, నిమ్మరసం వంటి పదార్థాలతో నల్ల ఉప్పు తీసుకున్నప్పుడు మలబద్ధకం సమస్య తలెత్తదు. 7. అలసటను తగ్గిస్తుంది: నల్ల ఉప్పు పగిలిన చర్మానికి చికిత్స చేయడంలో సహాయపడుతుంది. అలసటనూ దూరం చేస్తుంది.

తెల్ల ఉప్పు కంటే నల్ల ఉప్పు మంచిదా? ఆరోగ్య ప్రయోజనాల కోసం మీ తెల్ల ఉప్పును నల్ల ఉప్పుతో మార్చుకోవాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. 1. గడ్డలు ఏర్పడకుండా ఉండటానికి సాధారణ ఉప్పులో రసాయనాలు కలుపుతారు. నల్ల ఉప్పును ప్రాసెస్ చేయరు. కాబట్టి నల్ల ఉప్పు గడ్డలుగా ఏర్పడుతుంది. 2. తెల్ల ఉప్పులో అధిక స్థాయిలో సోడియం ఉంటుంది. ఇది రక్తపోటును పెంచుతుంది. ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అయితే నల్ల ఉప్పులో సోడియం చాలా తక్కువగా ఉంటుంది. 3. సాధారణ ఉప్పులో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. లవణాలలోని ఖనిజాలు మానవ శరీరం ద్వారా సులభంగా గ్రహించబడవు. నల్ల ఉప్పులో చాలా తక్కువ ఖనిజాలు ఉంటాయి. 4. నల్ల ఉప్పు జీర్ణక్రియలో సహాయపడుతుంది. అయితే తెల్ల ఉప్పు సమస్యలను పెంచుతుంది. కాబట్టి, తెలుపు కంటే నల్ల ఉప్పును ఎంచుకోవడం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు చెబుతున్నారు.

# కాఫీ పౌడర్తో ముఖంపై మచ్చలు దూరమవుతాయి



**కంటి వాపు..** కాఫీలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి ఉబ్బిన కళ్ళు, వాపులను తగ్గించడంలో మేలు చేస్తాయి. గ్రౌండ్ కాఫీని గోరువెచ్చని నీటిలో కలిపి అందులో దూది ముంచి కళ్ళ వాపు ప్రాంతంలో రాయండి.

**డార్క్ సర్కిల్స్..** అరటేబుల్ స్పూన్ కాఫీ పౌడర్కి 1 టేబుల్ స్పూన్ తేనె కలపండి. ఈ పేస్ట్ని కంటి కింద నల్లటి వలయాలకు అప్లై చేయండి. దీని 10 నుంచి 15 నిమిషాలు అలానే ఉంచి చల్లని నీటితో కడిగేయండి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సాయపడుతుంది. ఈ కారణంగా నల్లటి వలయాలు చాలా వరకూ దూరమవుతాయి.

**మొటిమలు..** మొటిమలు, దానికి కారణమయ్యే బ్యాక్టీరియాతో పోరాడేందుకు కాఫీ పొడి చక్కగా పనిచేస్తుంది. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు సహజమైన ఎక్స్ఫోలియేటర్గా పనిచేస్తుంది. దీంతో మీ ముఖాన్ని నెమ్మదిగి రాయండి. స్లో మోషన్లో మసాజ్ చేయండి. ఇలా చేయడం వల్ల డెడ్ స్కిన్ తొలగిపోయి మొటిమలు తగ్గుతాయి.

**ఫేస్ ప్యాక్ కోసం..** 1 టేబుల్ స్పూన్ శనగపిండిలో 3 టీ స్పూన్ల కాఫీ కలపండి. 3 టీ స్పూన్ల తేనె, 2 టీ స్పూన్ల అలోవేరా జెల్, 2 చుక్కల లావెండర్ ఎసెన్షియల్ వేసి బాగా కలపండి. ఇలా తయారైన ప్యాక్ని 15 నిమిషాల పాటు ముఖానికి రాసి ఆరిపోయే వరకూ ఉంచి నీటితో శుభ్రం చేయండి.

**యూవీ కిరణాల నుండి..** కాఫీలోని పాలీఫెనాల్స్ యూవి కిరణాల నుండి రక్షిస్తుంది. సూర్యరశ్మికి గురికావడం వల్ల ఏర్పడే వచ్చే ఫైన్ లైన్లు తగ్గిస్తుంది. 1 టేబుల్ స్పూన్ కాఫీతో పాటు 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపండి. దీన్ని 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆపై శుభ్రం చేసుకోండి.

కాఫీ, ఆలివ్ ఆయిల్ రెండింటిలోనూ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి అకాల వృద్ధాప్యం నుంచి చర్మాన్ని రక్షించడంలో సాయపడతాయి.

అరటీస్పూన్ కాఫీ పౌడర్కి 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్ వేసి బాగా మిక్స్ చేసి పేస్ట్లా చేయాలి. దీన్ని ముఖమంతా అప్లై చేయాలి. మీ శరీరంలో డ్రైగా ఉన్న భాగాలపై ఈ పేస్ట్ని వాడొచ్చు. దీన్ని 15 నిమిషాల పాటు అలాగే ఉంచి కడిగేయాలి.

**మచ్చలు..** కాఫీ మాస్కని రెగ్యులర్గా వాడితే మచ్చలు మాయమై మృదువైన, ప్రకాశవంతమైన, మచ్చలేని చర్మాన్ని పొందుతారు. కాఫీ వల్ల పెదవుల నలుపుదనం కూడా దూరమవుతుంది.

అర టేబుల్ స్పూన్ కాఫీ పౌడర్, అర టేబుల్ స్పూన్ తేనె, సగం నిమ్మరసం కలిపి మిశ్రమాన్ని తయారు చేయండి. మీ మచ్చలను దూరం చేసేందుకు స్పాట్ ట్రీట్మెంట్గా వాడొచ్చు. దీన్ని మచ్చలు, పెదాలపై అప్లై చేసి కొన్ని నిమిషాల పాటు 10 నిమిషాల పాటు అలానే ఉంచి చల్లని నీటితో కడిగేయాలి.

# డయాబెటిస్ బాధితులు ఈ పప్పులు ఓ వరం



పప్పులో అధిక పరిమాణంలో ప్రొటీన్ ఉంటుంది. ప్రొటీన్ కోసం పప్పులు తినమని వైద్యులు తరచుగా రోగులకు సలహా ఇస్తుంటారు. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా పప్పులు తినాలి కదా.. మరి మధుమేహ వ్యాధిగ్రస్తులు పప్పులు తినాలా వద్దా అనేది నిపుణుల ఏమంటున్నారు..? అవి తినాలంటే, ఏ పప్పు వారికి మేలు చేస్తుంది..? ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం ద్వారా మధుమేహం వంటి దీర్ఘకాలిక పరిస్థితులు ఉన్నవారికి . కానీ అవి ఎలా సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేసుకునేందుకు వైద్యుల సలహా ఇచ్చే నిర్దిష్ట పప్పులు ఏమైనా ఉన్నాయా? మధుమేహ వ్యాధిగ్రస్తులకు కొన్ని పప్పులు ఎలా మంచివి..?

**మధుమేహానికి కారణం ఏంటి?** 2030 నాటికి మధుమేహంతో జీవిస్తున్న వారి సంఖ్య 643 మిలియన్లకు చేరుతుంది. 2045 నాటికి 783 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది. ది ఇండియన్ ఎక్స్ప్రెస్లో ప్రచురించబడిన ఒక నివేదిక. ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ యొక్క ఏడీఎఫ్ డయాబెటిస్ అట్లాస్ టెన్త్ ఎడిషన్ 2021లో ప్రకారం, ఈ పెరుగుదల వెనుక ఉన్న ముఖ్య అంశాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. స్థూలకాయంతో పాటు సమతుల ఆహారం తీసుకోకపోవడం మధుమేహానికి ప్రధాన కారణమని వైద్య నిపుణులు అంటున్నారు.

**మధుమేహ వ్యాధిగ్రస్తులకు ధాన్యాలు ఉపయోగకరంగా ఉంటాయా?** జనాభాలో ఎక్కువ భాగం శాఖాహారం తినేవారని వైద్య నిపుణులు అంటున్నారు. ప్రపంచ మధుమేహ రాజధానిగా భారత్ మారుతోందని తాజా లెక్కలు చెబుతున్నాయి. డయాబెటిస్ డైట్ ప్లాన్లో పప్పు ధాన్యాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అయితే వీటికి ప్రోటీన్ మూలంగా ఉండటమే ముఖ్య కారణం. అధిక ఫైబర్, ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్ కంటెంట్ కారణంగా కాయధాన్యాలు నెమ్మదిగా జీర్ణమవుతాయని పరిశోధనలో తేలింది.

శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ప్లస్ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. కాయధాన్యాలు ఫైటోకెమికల్స్ (సపోనిన్లు , టానిన్లు) కూడా కలిగి ఉంటాయి. పప్పు తినడం వల్ల రక్తపోటు మెరుగుపడుతుందని పరిశోధనలు కూడా చెబుతున్నాయి.

**డయాబెటిక్ రొగులు ఏ పప్పులు తినాలి?** మధుమేహం ఉన్నట్లయితే పప్పు దినుసులను తెలివిగా ఎంచుకోవాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. నువ్వులు తినడం చాలా మంచిదని అంటారు. ఇది కొలెస్ట్రాల్ పెరగడాన్ని నియంత్రిస్తుంది. అంతేకాదు బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. అదే సమయంలో, మీరు మినుములను కూడా తినవచ్చు. ఇది మీకు శక్తిని ఇస్తుంది. ఇది కాకుండా, మీరు పెసర పప్పు కూడా తినవచ్చు. ఇందులో ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది.

అయితే ఈ విషయంలో మీరు మీ వైద్యుడని ఓసారి సంప్రదించడం కూడా అవసరం. ఎందుకంటే మీ రక్తంలో చెక్కర స్థాయి ఎలా ఉందో మీ వైద్యుడు మాత్రమే చెప్పగలరు. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి మీకు తగిన పప్పులను ఎంచుకోవడంలో మీ వైద్యుడు మాత్రమే సూచించగలడు. పప్పులు చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండవచ్చు.. అయితే అలా అని మీరు పప్పులను ఎక్కువగా తినవచ్చని దీని అర్థం కాదు. పప్పు దినుసులను ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, పేగు సంబంధిత సమస్యలు తలెత్తుతాయని మాత్రమే గుర్తుంచుకోవాలి.

## మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలు నవంబర్ 13 న సభలను జయప్రదం చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మధ్యాన్న భోజన కార్మికులు మహాసభలు , జయప్రదం చేయాలని,మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనాలు అమలు చేయాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో పాల్గొన్న మధ్యాహ్నం భోజన పథకం యూనియన్ నాయకులు జి తులసి మరియు సి ఐ టి యు జిల్లా అధ్యక్షులుఅన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యపోరాటాలు ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు మధ్యాహ్న భోజన కార్మికులకు మెనూ చార్జీలు 20 రూపాయలు పెంచాలని ,ఉద్యోగ భద్రత కల్పించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ,గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. న్యాన్యమైన బియ్యము సరుకులు సివిల్ సప్లై ద్వారా పాఠశాలకు అందించాలని హైస్కూల్లో పనిచేస్తున్న వారికి వేతనం ఇవ్వాలని ప్రతినెలా 5వ తేదీ లోపు మెనూ బిల్లులు చెల్లించాలని ఇట్లాంటి సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుటకు మహాసభలో సీతానగరం మండలంలో నవంబర్ 13వ తేదీన జరుగుతున్నాయి .కావున మధ్యాహ్న భోజన నిర్వాహకులు అందరూ ఈ మహాసభ జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏ లక్ష్మి, పార్వతి మంగ ,ఇందిర పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్ బకాయి వేతనాలు చెల్లించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గ్రీన్ అంబాసిడర్ల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జివెంకటరమణ ,మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలకు విశేష కృషి చేస్తున్న న్న గ్రీన్ అంబాసిడర్ లు, గ్రీన్ గార్డుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు.. గ్రామాలలో పారిశుధ్యం మెరుగుదలకు విశేష కృషి చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ లకు సకాలంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రోజు రోజు కి ధరలు పెరుగుతున్నాయి ఈ పరిస్థితులలో ఇస్తున్న తక్కువ జీతం కూడా ప్రతీ నెలా చెల్లించకపోతే వీరి జీవనం ఎలా సాగుతుందని ప్రశ్నించారు.స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వీరికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగానికి పాల్పడుతోందని దీనివలన ఈ దుస్థితి నెలకొందని విమర్శించారు.ప్రభుత్వం తక్షణమే 10 నెలలు బకాయి జీతాలు విడుదల చేయాలని, సబ్బులు, నూనెలు, బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేసారు,లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సి ఐ టి యు గ్రీన్ అంబాసిడర్ యూనియన్ నాయకులు సురేష్ ప్రసాదు ప్రకాశం దశరద గ్రీనంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు అనంతరం కార్యాలయం లో డిఆర్ఓ కి వినతిపత్రం సమర్పించటం ఇవ్వటం జరిగింది.

## చిత్త శుద్ధి

చిత్తం
చిత్త శుద్ధి నాటి మాటలు
దోచుకొని, దాచుకో
నేటి నేతల, పాలకుల ప్రగతికి దారులు.
మా దారులు మావి మా తీరులు మావి.
మా చేతలు మావి మా అధినేత నిర్ణయాలు. మాకు శిరోధార్యం.
ఓటు మాకు ఎవరూ ఉత్తినే వేయ లేదు.
అప్పుడు మేం మీ చుట్టూ తిరిగాం.
ఇప్పుడు మిమ్మల్ని మా చుట్టూ తిప్పుకుంటాము.
మీరు ఏమను కున్న మా కనవసరం.
మార్పు మాలో కాదు మీ ఓటరు లో రావాలి.
మా అవినీతికి కారణం మీ ప్రోత్సాహ మే అని గమనించండి.
అందుకే ఓటును అమ్ము కోకండి ఓటును నమ్ముకోండి.

## మెగాసదరం శిబిరానికి విశేష స్పందన



**అల్లూరి జిల్లా, చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** సేతు కార్యక్రమం ద్వారా అల్లూరి జిల్లా పోలీస్ శాఖ, ఐటీడీఏ సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా సదరం శిబిరానికి విశేష స్పందన లభించింది. చింతపల్లి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సదరం శిబిరంలో మొదటి రోజైన శుక్రవారం నాడు జిల్లాలోని పలు మండలాల నుంచి అధిక సంఖ్యలో దివ్యాంగులు, వికలాంగులు చేరుకోగా, మారుమూల ప్రాంతాల నుంచి పోలీస్ శాఖ ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తూ అనేక మందిని శిబిరానికి తీసుకువచ్చారు. గతంలో ఏజెన్సీలోని దివ్యాంగులు లేదా వికలాంగులు సదరం సర్టిఫికెట్ నిమిత్తం వ్యయ ప్రయాసలకోర్చి మైదాన ప్రాంతాలకు లేదా విశాఖపట్నం వెళ్లి దరఖాస్తు చేసుకునేవారు అయినా మూడు నెలల సమయం పట్టేది. చాలా గిరిజన గ్రామాలలో వివిధ వైకల్యాలు కలిగి సదరం ధ్రువీకరణ పత్రం లేక వివిధ ప్రభుత్వ పథకాలకు నోచుకోలేకపోతున్నారు. కాగా నేడు పోలీస్ శాఖ, ఐటీడీఏ సహకారంతో ఉచితంగా నేరుగా శిబిరానికి వెళ్లి కేవలం మూడే మూడు గంటల్లోనే సదరం సర్టిఫికెట్లు పొందుతున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారు అక్కడికి వచ్చిన దివ్యాంగులు. చెవిటి, మూగ, అంధత్వం, మతిస్థిమితం, ఎముకలు వంటి పలు విభాగాలకు చెందిన నిపుణులైన 15 మంది డాక్టర్ల బృందంతో ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి, అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించి వారి యొక్క వైకల్య స్థాయిని బట్టి తక్షణమే సదరం సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు చేపడుతుండటంతో అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు గాను వివిధ మండలాలకు చెందిన సచివాలయ సిబ్బందితో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. కేవలం మొదటి రోజే ఎనిమిది వందల పైచిలుకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి, సుమారు 200 మందికి పైగా సదరం సర్టిఫికెట్లను అదేరోజు అర్హులకు అందించడం విశేషం.

ఈ సదరం ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న గ్రామ వార్డు సచివాలయ కమిషనర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ ఏజెన్సీలోని నిరుపేద గిరిజనులైన దివ్యాంగులు, వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఈ మెగాసదరం శిబిరం ఎంతగానో తోడ్పడుతుందని, తక్కువ వ్యవధిలో సదరం సర్టిఫికెట్ పొంది ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు పథకాలకు అర్హులవుతారని అన్నారు. సదరం శిబిరం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అలాగే ఐటీడీఏ పీఓ రోణంకి గోపాల కృష్ణ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని, వారి కృషి ఫలితంగా నేడు అనేకమంది సదరం సర్టిఫికెట్లు పొందగలుగుతున్నారని అన్నారు. అనంతరం చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలలో వివిధ వైకల్యాలతో అనేకమంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, మారుమూల ప్రాంతాల్లోని అనేకమందికి సదరం ధ్రువీకరణ పత్రం లేక ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ పథకాలకు దూరమవుతున్నారని, వీటిని గుర్తించి ప్రభుత్వ సహకారంతో ఈ సదరం శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.

సబ్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ సదరం శిబిరాలను డివిజన్ల వారీగా పెట్టే ఆలోచన చేస్తున్నామని, అదేవిధంగా పాడేరులో కూడా మెగా సదరం క్యాంపు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని, ఇక్కడ అవకాశం పొందలేని వారు పాడేరులో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నర్సింగరావు, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో రమేష్, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీపీ అనూష దేవి, చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ డి పుష్పలత, పోలీస్ సిబ్బంది, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిసెంబరు 21న జగనన్న కాలనీల్లో గృహప్రవేశాలు

**విజయనగరం:** డిసెంబరు 21న సామూహిక గృహప్రవేశాలకు జగనన్న కాలనీలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక సదుపాయాల కల్పన కూడా పూర్తి కావాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 50శాతం ఇళ్లు పూర్తయిన కాలనీలకు వెంటనే త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. గృహనిర్మాణ ప్రగతి తక్కువగా ఉన్న మండల అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వారం రోజుల్లో పరిస్థితి మెరుగుపడాలని ఆదేశించారు. జగనన్న గృహనిర్మాణం, సచివాలయాలు, ఆర్‌బికె, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం, జలజీవన్ మిషన్, స్పందన గ్రీవెన్స్, స్వామిత్ర, రీసర్వే, కన్వర్జెన్సీ పనులు మొదలగు అంశాలపై కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న గృహనిర్మాణ ప్రగతిపై, మండలాల వారీగా సమీక్షించారు. కొన్ని మండలాల్లో ప్రగతి తక్కువగా ఉండటానికి కారణాలను ఆరా తీశారు. వర్షాల కారణంగా పనులు ఆపేసిన చోట, వెంటనే మొదలు పెట్టాలని సూచించారు. ఇసుక సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాలనీల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు, ఆర్చ్‌లను నిర్మించాలని సూచించారు.

## బ్లడ్ బ్యాంక్ స్థాపిస్తున్న సంస్థకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బ్లడ్ బ్యాంకు స్థాపిస్తున్న సంస్థకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఏ.పి.టిడ్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.యొక్క పర్యటనలో భాగముగా రెడ్ క్రాస్ సంస్థ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు గా పదవీ బాధ్యతలు చేపట్టిన మంచుపల్లి శ్రీరాములుకి ఛైర్మెన్ అభినందిస్తూ తదుపరి వారి చేతుల మీదుగా దుశ్శాలు వాతో ఘన పౌర సన్మానం చేసారు.మాట్లాడుతూ నేడు పేదల నుండి సంపన్న వర్గాల వరకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడి వారికి వారి కుటుంబాలకు అండగా నిలిచే అత్యున్నత సంస్థ అయినటువంటి రెడ్ క్రాస్ సంస్థకు సుపరిచితులు, అజాత శత్రువు,మంచి స్నేహశీలి, ఎందరో విద్యార్థులకు గురువు మంచుపల్లి శ్రీరాములు రెడ్ క్రాస్ సంస్థకు పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా హర్షించదగ్గ విషయం మన జిల్లా కు అది ఎంతో గర్వకారణమని కొనియాడుతూ వారు చేసినటువంటి పలు సామాజిక కార్యక్రమాలను గుర్తు చేయడం జరిగింది. పార్వతీపురం లో నిర్మించదలచిన బ్లడ్ బ్యాంకు నాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడమైనది. విధముగా ప్రభుత్వము నుండి రెడ్ క్రాస్ సంస్థ కావలసిన ఏటువంటి సహకరమైన అందించేందుకు ఈ జిల్లా వాసిగా తన వంతు తప్పక కృషి చేసి చేదోడు వాదోడుగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం ఛైర్మెన్ కి మంచుపల్లి శ్రీరాములు ఆత్మీయంగా తన కృతజ్ఞతలు తెలపడం జరిగింది.పై ఈ కార్యక్రమంలో బి .ఎన్.బి.రావు, పెంటపాటి ముత్యాలు చుక్క లక్ష్మ నాయుడు,తాడ్డి రమేష్ మరియు పలు స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున వారి అభిమానులు పాల్గొనడం జరిగింది.

## యూఎస్‌డీ 7.55 మిలియన్‌తో ఇసబెల్లా ప్రైవేట్ లిమిటెడ్‌లో 51 శాతం వాటా సొంతం చేసుకున్న ఫిలాటెక్స్ ఫ్యాషన్స్ లిమిటెడ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రీమియం క్వాలిటీ సాక్స్ తయారీ పరంగా అతి పెద్ద సంస్థలలో ఒకటైన ఫిలాటెక్స్ ఫ్యాషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఎఫ్ఎల్) ఇప్పుడు అప్పెరల్స్ తయారీ వ్యాపారంలో ఉన్న ఇసబెల్లా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీలంకలో 51 శాతం వాటాలను 7.55 మిలియన్ యూఎస్ డాలర్లకు సొంతం చేసుకుంది. గత 25 సంవత్సరాలుగా ఇసబెల్లా, శ్రీలంక సాక్స్, టైట్స్ తయారీ, సరఫరా వ్యాపారంలో ఉండటంతో పాటు జర్మనీ, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్ వంటి దేశాలకు సరఫరా చేస్తుంది. దక్షిణాసియాలో రెండవ అతిపెద్ద సాక్స్, టైట్స్ తయారీ సంస్థ ఇది. దీని వార్షిక తయారీ సామర్థ్యం 48 మిలియన్ జతలు. వీరు విస్తృత స్థాయిలో సాక్స్ ను తయారు చేస్తారు. వీటిలో బిజినెస్, క్యాజువల్, ఫ్యాషన్ మొదలైనవి ఉన్నాయి. వీటిని కాటన్, బాంబూ, విస్కోస్ , అక్రిలిక్ వంటి యార్న్‌తో తయారుచేస్తారు. ఫిలాటెక్స్ ఫ్యాషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఎఫ్ఎల్) రెండు దశాబ్దాలుగా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ సంస్థ హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇక్కడ సంవత్సరానికి ఏడు మిలియన్ సాక్స్‌ను తయారు చేయగల సామర్థ్యం ఉంది. ఈ మెషీన్స్ అన్నీ కూడా పూర్తి స్థాయిలో కంప్యూటరైజ్డ్ ఆటోమేటిక్ మెషీన్లు. నిట్టింగ్, ఎంబ్రాయిడరీలో అత్యాధునిక సాంకేతికతలను ఇవి కలిగి ఉన్నాయి.

## తగరపువలసకు చెందిన ఎలక్ట్రికల్ వ్యాపారి మిస్సింగ్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలస లో నివాసం ఉంటున్న ఎలక్ట్రికల్ వ్యాపారి కనబడలేదనీ ఫిర్యాదు అందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం రాజస్థాన్ ప్రాంతానికి చెందిన మనారం చౌదరి (32) తగరపువలస జోగావారివీధిలో నివాసం ఉంటూ, తాతా థియేటర్ వద్ద తన అన్నయ్య బుగతారాం చౌదరి,తను తాతా థియేటర్ వద్ద ఎలక్ట్రికల్ షాపు పెట్టారు. అయితే మనారం చౌదరి ఎలక్ట్రికల్ సామానులు ఆనందపురం లో ఇవ్వాలని ఈనెల 2న మధ్యాహ్నం ఇంటి నుంచి బయలుదేరి వెళ్ళి తిరిగి రాలేదని చెప్పారు. రాజస్థాన్ వెళ్ళారేమోననీ అడిగిన ఎవరూ రాలేదనీ సమాధానం చెప్పడంతో గురువారం ఫిర్యాదు చేసారనీ తెలిపారు. బుగతారాం చౌదరి ఇచ్చిన ఫిర్యాదుమేరకు భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి స్పందన రద్దు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఈ నెల నాలుగవ తేదీ శుక్రవారం లిస్పందనలి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించారు. జిల్లా కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ శుక్రవారం విజయవాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంకు హాజరు కానున్నందున పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్నిరద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. తదుపరి వారమైన 11వ తేదీ శుక్రవారం నుండి ప్రతివారం లిస్పందనలి కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ వారం స్పందన రద్దును గమనించి స్పందనలో ఫిర్యాదులు అందించటానికి నేడు ఎవ్వరూ రావద్దని కలెక్టర్ సూచించారు.

## కోర్టు కేసుల విచారణ తాత్కాలిక వాయిదా

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఈనెల 4 వతేదీన ఐ.టి.డి.ఏ లో నిర్వహించవలసిన కోర్టు కేసుల విచారణ. తే.18.11.2022 ది. కి వాయిదా వేస్తున్నామని పి.ఓ. అర్. గోపాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కక్షి దారులు మార్పును గమనించాలని కోరారు..

## డాక్టర్ సూలగుత్తి నర్శమ్మ

ఏమీ చదవు రాని మంత్రసాని నూటికి 99% శాతం ఫ్రీ డెలివరీ లు చేస్తే. ఎంబీబీఎస్, దీజీఓలు, ఎండీ దీజీఓలు చదివి నార్మల్ డెలివరీ చేయలేని డాక్టర్లు దాదాపు 80% మన దేశంలో...(అందరూ కాదులే)

అలాంటి ఒకావిడ జీవితం మీకోసం సూలగుత్తి నరసమ్మ(97). 97 సంవత్సరాల వయస్సున్న ఈమె కర్ణాటక రాష్ట్రం వెనుకబడిన కొండ ప్రాంతంలో ఎటువంటి వైద్య సదుపాయాలు లేని, కనీసం రోడ్డు సదుపాయాలు కూడా లేని తాండాలలో ప్రకృతి వైద్యం చేస్తుంది. ముఖ్యంగా గర్భవతులకు సుఖప్రసవం చేయించడంలో ఈవిడ దిట్ట.ఆధునిక స్కానింగ్ సైతం గుర్తించలేని కొన్ని గర్భస్త శిశువు లక్షణాలను ఈవిడ తన ప్రక్రృతి వైద్య విధానం ద్వారా ఖచ్చితంగా గుర్తించగలదు. Specialist గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు సైతం ఈవిడ ప్రతిభకు అబ్బురపడుతారు. బెంగుళూరులోని అనేక Multi/Super Speciality ఆసుపత్రుల డాక్టర్లు సైతం ఈవిడకు అభిమానులుగా ఉన్నారు.,

తల్లి గర్భంలోని శిశువు నాడి ఎలా కొట్టుకుంటుంది, తల ఏ దిశలో ఉంది, ఉమ్మనీరు పరిస్థితి, శిశువు ఆరోగ్యంగా ఉందా, అంగవైకల్యం ఏమైనా ఉందా, ప్రసవం ఎన్ని రోజుల్లో కాగలదు, సిజేరియన్ తప్పనిసరా, పుట్టబోయే బిడ్డ బరువు ....వంటి విషయాలు ఖచ్చితంగా చెబుతుంది.,ఒకవేళ సిజేరియన్ తప్పనిసరి అయితే ముందే హెచ్చరించి తగిన సూచనలు చేసి సమీప ఆసుపత్రికి ముందే చేరేలా చేసి ప్రమాదాన్ని నివారిస్తుంది.

సూలగుత్తి అంటే కన్నడ భాషలో ప్రసవాలు చేసే దాది లేదా మంత్రసాని అని అర్థం. ఈమె నిరుపేద కుటుంబంలో జన్మించింది. ఈమె తన జీవిత కాలంలో 15,000 పైగా ప్రసవాలు చేసింది.,తను ఎటువంటి డబ్బులూ తీసుకోదు., ఎవరైనా తనకు డబ్బులు గాని, బహుమతులు గానీ తన ఇంటికి పంపిస్తే వాటిని ఆవిడ స్వయంగా పంపించినవారి ఇంటికి వచ్చి ఇచ్చిపోతుంది., ఆమె రోజువారీ వ్యవసాయ కూలీగా బ్రతుకుతున్నారు. Tumkur యూనివర్సిటీ ఆమె నిస్వార్థ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

## ఆంధ్రాయూనివర్శిటీ మరియు ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్‌ల మధ్య ఒప్పందం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం తన పరిశోధన మరియు విద్యా కార్యక్రమాలను జాతీయ మరియు అంతర్జాతీయంగా సమాజంలోని వర్గాలకు విస్తరించడానికి పరిశ్రమ మరియు ప్రభుత్వేతర సంస్థలతో సహకరిస్తుందని అన్నారు.

ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్‌తో ఈరోజు జరిగిన అవగాహన ఒప్పందంపై సంతకాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రా యూనివర్శిటీ మరియు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఈరోజు ఇక్కడ ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

ప్రొఫెసర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఇన్‌స్టిట్యూట్ మరియు యూనివర్శిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, స్థానిక స్వయం ప్రభుత్వ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్, ఫుడ్ సైన్స్ అండ్ ప్రాసెసింగ్, జిఐఎస్ మరియు రిమోట్ సెన్సింగ్‌పై డిప్లొమా కోర్సులను ఆఫర్ చేస్తుందని చెప్పారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జైరాజ్ ఫాటక్ మాట్లాడుతూ, ఈ సంస్థకు భారతదేశం అంతటా సహకారాలు ఉన్నాయని అన్నారు. ఈ సంస్థ 1926లో ముంబైలో స్థాపించబడింది.

ప్రొఫెసర్ వి కృష్ణ మోహన్, రిజిస్ట్రార్, డాక్టర్ చల్లా రామకృష్ణ, డైరెక్టర్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ సెంటర్, Mr.A.N.శెట్టి, OSD మరియు మిస్టర్ బెరేందర్ సింగ్ ఫర్థ్యాల్, రీజినల్ డైరెక్టర్, ఇన్సిట్యూట్ పాల్గొన్నారు.

# బ్లాక్ బస్టర్ మూవీ యూనిట్ థియేటర్ విజిట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నందు విజయ్ కృష్ణ రేష్మి గౌతమ్ హీరో హీరోయిన్లుగా,,,, రాజ్ విరాట్ దర్శకత్వంలో, ప్రవీణ్ పగడల నిర్మాతగా,, చిత్రీకరించిన చిత్రం బొమ్మ బ్లాక్ బస్టర్. ఈ చిత్రం విడుదలై అఖండ ప్రేక్షక ఆదరణ పొందింది.. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, చిత్ర నగర సినీ యూనిట్. థియేటర్కు వెళ్లి ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ ప్రెసిడెంట్ పాత్రధారి... రవి నాగ్.. మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ చిత్రంలో నటనకి ఆస్కారం ఉన్న మంచి పాత్ర లభించిందని.. అచ్యుతాపురంలో కొంత భాగం షూటింగ్ జరిగిందని ఈ చిత్రంలోని అవకాశము కల్పించిన దర్శక నిర్మాతకు కృతజ్ఞతలు అన్నారు. (ఫోన్లో),,, హీరోయిన్.రేష్మి గౌతమ్ మాట్లాడుతూ,, మత్స్యకారుల జీవన నేపథ్యంలో నిర్మించిన గొప్ప చిత్రం అని.. ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షక దేవుళ్లకు కృతజ్ఞతలు అందమే సినీ నటుడు రవి నాగ్.కి... ఇంకా మంచి మంచి అవకాశాలు రావాలని,, .. చెవిలో... కంగ్రాట్యులేషన్స్ అని చెప్పిందామె. హీరో నందు ఫోన్ లో మాట్లాడుతూ మాస్ లుక్ లో చేయడం గొప్పగా భావిస్తున్నానని. అన్నారు... ఇంకా థియేటర్ విజిట్ కార్యక్రమములో సినీనటుడు గోపి నాయుడు .. ప్రసాద్ మరియు ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్‌బీ సినీ నటుడు బాబుదేవ్... ఇంకా నగర సినీ కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేనాని పవన్ కళ్యాణ్‌కు భద్రత పెంచాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ వ్యవస్థాపకులు, జనసేనాని పవన్ కళ్యాణ్ కు భద్రత పెంచాలని పార్వతీపురం మన్యం జిల్లా అదనపు ఎస్పీ ఓ .దిలీప్ కిరణ్ ను జనసేన పార్టీ నాయకులు కోరారు. శు క్రవారం జనసేన పార్టీ జిల్లా నాయకులు చెందక అనిల్ కుమార్, వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీస్, నెయ్యిగాపుల సురేష్, మండల శరత్ బాబు, రమేష్ తదితరులు జిల్లా అదనపు ఎస్పీ ఓ. దిలీప్ కిరణ్ ను కలిసి పవన్ కళ్యాణ్ భద్రత విషయంతో పాటు, పార్వతీపురం లో జరుగుతున్న దొంగతనాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పవన్ కళ్యాణ్ ప్రాణాలకు ముప్పు ఉందంటూ కేంద్ర నిఘా వర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ కు భద్రత పెంచాలని ఎటువంటి ముప్పు లేకుండా చర్యలు చేపట్టే విధంగా జిల్లా పోలీసు ఎస్పీ కార్యాలయం ద్వారా రాష్ట్ర డిజిపి కి వినతి పత్రాన్ని ఇస్తున్నామన్నారు. వైజాగ్ ఘటన ముందు నుండి పవన్ కళ్యాణ్ పై అరాచక శక్తులు రెక్కీ నిర్వహిస్తున్నాయని, వైజాగ్ సంఘటన తర్వాత కూడా తన నివాసము, కార్యాలయం వద్ద రెక్కీ నిర్వహించడం, కాన్వాయ్ లోకి వాహనం రావడం తదితర సంఘటన నేపథ్యంలో రాష్ట్ర పర్యటన లో తమ జనసేనాని పవన్ కళ్యాణ్ కు అవసరమైన గట్టి భద్రతను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఇటీవల పార్వతీపురంలో దొంగతనాలు జోరుగా జరుగుతున్నాయని, దీనికి ప్రజలు భయాందోళన చెందుతున్నారని, తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన జిల్లా ఆదరణ పిఎస్పీ ఓ. దిలీప్ కిరణ్ మాట్లాడుతూ దొంగతనాల కట్టేందుకు నిఘా పెంచామని, ప్రత్యేక బలగాలను రప్పించామని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. దొంగలను పట్టుకునే విషయంలో దొంగతనాలు అరికట్టే విషయంలో చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు అదనపు పిఎస్పీకి వినతి పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లా ఆసుపత్రి జంక్షన్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ఆరోపించారు.

# మహిళల మనసు దోచే చేనేత వస్త్ర ప్రదర్శన



**విజయనగరం:** రాష్ట్ర నలు మూలల నుండి చేనేత కళాకారులచే మగ్గాల పై తయారు చేసిన చేనేత వస్త్రాలు మహిళల మనసును దోచే లా ఉన్నాయి. రాష్ట్ర హ్యాండ్ లూం ఎక్స్పో శుక్రవారం స్థానిక మేసానిక్ టెంపుల్ లో ప్రారంభం అయ్యింది. రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్, ఎం.ఎల్.సి డా. సురేష్ బాబు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి తదితరులు చేనేత ప్రదర్శనను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో 60 స్టాల్స్ లో ధర్మవరం, వెంకట గిరి, మంగళగిరి, చీరాల, మచిలీపట్నం , కడప, నారాయణ్ పేట, ఉప్పడ, పోచంపల్లి సిద్ధిపేట కాటన్, పెద్దాపురం, కుప్పడం, వరంగల్ డర్రీస్, పొందూరు ఖాదీ, పార్వతీపురం, కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్ , జైపూర్, ఉత్తరప్రదేశ్ నుండి వచ్చిన బెడ్ షీట్స్ , డోర్ మాట్స్ , ఫ్లోర్ మాట్స్ తదితర వస్త్ర సామాగ్రి సరసమైన ధరలకే అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 17 వ తదీ వరకు సెలవు రోజుల్లో కూడా ప్రదర్శన ఉంటుందని చేనేత జౌళి శాఖ అధికారి మురళీ కృష్ణ తెలిపారు. సుమారు 60 లక్షల వరకు విక్రయాలు జరగవచ్చని అంచనా వేస్తున్నామని, మన్నిక గల వస్త్రాలు , మగ్గం ధరలకే విక్రయించడం జరుగుతుందని, అన్ని వయసుల వారికీ, అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని ఏ.డి. తెలిపారు.

**చేనేత కార్మికులను అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నాం: డిప్యూటీ స్పీకర్ కోలగట్ల:** వస్త్ర ప్రదర్శన అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడుతూ చేనేత కార్మికులలో ఉత్సాహాన్ని నింపి, వారిని ప్రోత్సహించడానికి ఇలాంటి ఎక్స్పో లు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రం లోని చేనేత సంఘాలను ఆహ్వానించి ఉచితంగా వారికీ స్టాల్స్ ను ఏర్పాటు చేసి రెండు వారాలు పాటు వారి ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. మిల్లులతో పోటీ పడి నాణ్యతలో, మన్నిక లో రాజీ పడకుండా నేతన్నలు తయారు చేసిన వస్త్రాలకు డిమాండ్ అధికంగా ఉందని, కొనుగోళ్ళు కూడా బాగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. చేనేత ను జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్న వారికీ రాష్ట్ర ప్రభుత్వం 50 ఏళ్ళు నిండ గానే పించన్ అందించి ఆదు కుంటున్నట్లు గుర్తు చేసారు. అదే విధంగా నేతన్న నేస్తం క్రింద మగ్గాలు, నూలు, సామాగ్రి ని కొనుగోలు చేసుకోడానికి సహకరి స్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం అన్ని విధాలా నేతన్నలకు ధైర్యాన్ని కలిగిస్తోందని తెలిపారు. నేతన్నలతో కాసేపు ముచ్చ టించి, వారికీ ప్రభుత్వం నుండి అందుతున్న సహకారం, వారి కష్టాలు, లాభాలు తదితర అంశాల పై ఆరా తీసారు. నేడు నేతన్నలంతా ఆనందంగా ఉన్నామని వ్యక్తం చేస్తున్నారని, నేతన్నల మాటలు ఎంతో సంతృప్తి నిస్తున్నాయని అన్నారు. ప్రజలంతా విరివిగా చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలనీ విజ్ఞప్తి చేసారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత ఎక్స్పోలను నిర్వహిస్తూ నేతన్నలను ప్రోత్సహించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఖద్దరుకు ప్రాముఖ్యం ఎప్పటికీ పెరుగుతూనే ఉంటుందని, చేనేతలు హుందాను పెంచుతాయని అన్నారు. కార్పొరేషన్లతో పోటీపడి మంచి డిజైన్లతో తయారు చేసి నేతన్నలు వారి నైపుణ్యాన్ని చూపిస్తు న్నారని తెలిపారు. 20 శాతం వరకు ఇతర రాష్ట్రాల వారికీ కూడా కేటాయించడం వలన బయట రాష్ట్రాల వారికీ కూడా లబ్ది చేకూరుతుందని అన్నారు. 50 ఏళ్ళు దాటిన వారికి పించన్, నేతన్న నేస్తం పథకం క్రింద ఆర్ధిక సహకారం అందిస్తు ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తుందన్నారు.


# "వైయస్సార్ అచీవ్ మెంట్" అమృతఫల సొసైటీకి జిల్లా కలెక్టర్ ప్రశంస



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు ప్రభుత్వం నుండి 'వైయస్సార్ అచీవ్ మెంట్ అవార్డు'ను సాధించిన "అమృతఫల" రైతు ఉత్పత్తిదారుల సొసైటీని వారికి సహకరించిన జిల్లా ఉద్యానవన శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జెసి కల్పనా కుమారి అభినందించారు. కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, అమృత ఫల సీఈవో కే.ఎల్. ఎన్. మౌక్తిక అవార్డును, మెమొంటోను కలెక్టర్ కు చూపించారు. ఈ సందర్భంగా జిల్లాకు మంచి పేరు తెచ్చినందుకుగాను అమృతఫల రైతు సంఘానికి, వారికి తోడ్పాటునందించిన ఉద్యానవన శాఖను కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా డిడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ కూరగాయలు పళ్ళు పండించడం, కోల్డ్ స్టోరేజ్, మార్కెటింగ్ చేయడంలో అమృతఫల సంఘం స్వయం సమృద్ధి సాధించారని వారి కృషికి తగ్గ ఫలితం దక్కిందన్నారు.


స్టార్ లైఫ్ గ్లోబల్ (హైద్రాబాద్ ), విశాఖ సంస్కృతి మాస పత్రిక ఆధ్వర్యంలో.. ఆహ్వానం

ప్రముఖ పర్సనాలిటీ డెవలప్ మెంట్ ట్రైనర్
శ్రీ దాసరి వీరా రెడ్డి గారు రచించిన
వ్యక్తిత్వ వికాస పుస్తకాల
ఆవిష్కరణ - మహోత్సవం
& ఆధ్యాత్మిక ప్రసంగం



నవంబర్ 13 - 2022 ఉదయం 10 గం - 1 గం వరకు
వేదిక :పౌర గ్రంధాలయం,ద్వారకా నగర్ ,
విశాఖపట్నం

ముఖ్య అతిథి:
శ్రీ మతుకుమిల్లి శ్రీ భరత్ గారు
ప్రెసిడెంట్,గీతం యూనివర్సిటీ
( మార్చుకోవడమే.. మార్గం.. పుస్తక ఆవిష్కర్త )

గౌరవ అతిధులు :
మీ జీవితం.. మీ చేతుల్లో.. పుస్తక ఆవిష్కర్త:
శ్రీ బ్రహ్మ కుమారీ రామేశ్వరి గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ బ్రహ్మ కుమారీ విమల గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ శిరేల సన్యాసి రావు గారు
ఎడిటర్,విశాఖ సంస్కృతి మాస పత్రిక
శ్రీ మేడా మస్తాన్ రెడ్డి గారు
కార్యదర్శి, క్రియేటివ్ కామెడీ క్లబ్

" చికాగో మత సమ్మేళనం కోసం..
వివేకానంద గురించి రాసిన లేఖలో
వివేకానంద గురించి మాట్లాడుతూ..
సమ్మేళనంలో ప్రసంగించేందుకు
అతని అర్హతను ప్రశ్నించడం అంటే..
సూర్యుడు వెలుగునివ్వడానికి
అర్హతేమిటని ప్రశ్నించడమే.. "
- డా. జె. రైట్

భక్తి,జ్ఞానం,వివేకం అణువు అణువున
నింపుకున్న ఆత్మబంధువులు
అందరికీ.. ఆధ్యాత్మిక అభిరుచి
కలిగిన ఆత్మీయ అతిధులు
అందరికీ స్వాగతం

అందరూ ఆహ్వానితులే..

www.starlifeglobal.com For Details Cont: 9603265906



జనహిత మ్యాట్రిమొని
తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, (మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం- 530003
వేదిక : ప్రహ్లాదపురం, ఆర్టీసీ డిపో ఎదురుగా
సింహాచలం రోడ్డు, విశాఖపట్నం



తేది: 6-11-2022 (ఆదివారం)
సమయం: ఉదయం 11.00 గం.ల నుండి
మధ్యాహ్నం గం. 3.00 వరకు

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై
బెంగుళూరు, పూణె వంటి ప్రముఖ
నగరాలలో పని చేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
9393949345, 8074541283
98492 76884 (వంగూరి గణేష్: విశాఖపట్నం)


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.